

# విజయభాను

విజయవాడ, ఆదివారం 27-08-2017 VIJAYABHANU DAILY VIJAYAWADA EDITION సంపుటి : 10 సంచిక : 84 పేజీలు : 8 వెల : 1 రూపాయి


### నంద్యాలలో తెదేపాకు మంచి

## మెజార్టీ ఖాయం

క్షేత్రస్థాయిలో ప్రచారవేగం పెంచాలి

అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



అమరావతి: నంద్యాల ఉపఎన్నికల్లో కనబర్చిన ఉత్సాహం కాకినాడ కార్పోరేషన్ ఎన్నికల్లోనూ నేతలు కొనసాగించాలని ముఖ్యమంత్రి, తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు. కాకినాడ కార్పోరేషన్ ఎన్నికలపై మంత్రులు, క్లస్టర్ కోఆర్డినేటర్లు, 1400 మంది బూత్ కమిటీ సభ్యులతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నంద్యాలలో మంచి ఫలితం సాధించ తరువాయి 2లో

### ఆకలి, అవిద్య, అసమానతలు తొలిగినప్పుడే

## దేశ పురోగతి

- తెలుగు రాష్ట్రాలు అభివృద్ధికి కృషిచేయాలి
- తెలుగుభాషను పరిరక్షించండి
- చట్టసభల్లో అర్థవంతమైన చర్చలు జరగాలి
- ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు

అమరావతి: తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలహించుకోకుండా కలిసి మెలిసి పనిచేయాలని ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలన్నదే తన ఆకాంక్ష అని చెప్పారు. తెలుగు భాషను





పరిరక్షించాలని ఇరు రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున నిర్వహించిన పౌర సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని తరువాయి 2లో

### అనుసంధాన రహదారి పనులు

## వేగవంతం చేయండి



విజయవాడ: రాజధాని అమరావతి నగరానికి ప్రధాన రవాణా మార్గమైన అనుసంధాన రహదారి (సీడ్‌యాక్సిస్‌రోడ్డు) నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) సీఎండీ డి.లక్ష్మీపార్థసారథి అధికారులు, గుత్తేదారులకు సూచించారు. ఆమె రాజధాని అమరావతిలో నిర్మిస్తున్న సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన ప్రగతిని పరిశీలించారు. అబ్బరాజుపాలెం వద్ద ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు చెందిన పైపులైను మీదుగా తరువాయి 2లో

### అగ్రిగోల్డ్ ఆస్తులను

## కబళించేందుకు కుట్ర



అజిత్‌సింగ్‌నగర్ : అగ్రిగోల్డ్ ఆస్తులను బినామీ పేర్లతో కారుచౌకగా కబళించేందుకు ప్రభుత్వంలోని తరువాయి 2లో

## ఆ ప్రచారం అవాస్తవం

- జగన్‌ను కలుపుకునే ఆలోచన లేదు
- పొత్తుల గురించి అగ్రనాయకత్వం ఆలోచిస్తుంది
- భాజపా నేత పురందేశ్వరి

కాకినాడ: భాజపా, వైకాపా కలవబోతున్నాయంటూ వస్తున్న ప్రచారం పూర్తి అవాస్తవమని భాజపా నేత పురందేశ్వరి తెలిపారు. రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ తెలుగుదేశంతో కలిసే ఉన్నామని పేర్కొన్నారు.

అదే పొత్తు కొనసాగుతుందని స్పష్టంచేశారు. పొత్తుల గురించి ఢిల్లీలోని అగ్ర నాయకత్వం ఆలోచన చేస్తుందని తెలిపారు. ప్రస్తుతం జగన్‌ను కలుపుకొనే ఎలాంటి ఆలోచనా భాజపాకు లేదని వెల్లడించారు. కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో కాకినాడ వచ్చిన ఆమె జగన్, భాజపా పొత్తు గురించి విలేకర్లతో మాట్లాడారు.



## రూ.1.75 కోట్లతో అభివృద్ధి పనులు



దుగ్గిరాల: మండలానికి ఇసుక సీనరేజి నిధులు రూ.2.38 కోట్లు వచ్చాయని వీటిలో రూ.1.75 కోట్లతో పనులు చేయడానికి అవకాశం ఉందని ఎంపీపీ చల్లపల్లి తరువాయి 2లో

### గుర్మీత్‌కు

## 'జడ్' కేటగిరి భద్రత రద్దు..

- హరియాణాలో విధ్వంసం
- పెచ్చుమీరుతున్న అల్లర్లు
- మృతుల సంఖ్య 31
- క్షతగాత్రులు 300కి పైమాటే
- పంచకులలో 144 సెక్షన్
- డీసీపీ అశోక్‌కుమార్ సస్పెన్షన్



చండీగఢ్: అత్యాచారం కేసులో డేరా సచ్చా సౌధా గురువు గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌ను న్యాయస్థానం దోషిగా తేల్చడంతో ఆయన అనుచరులు పంజాబ్, హరియాణాల్లో విధ్వంసం సృష్టిస్తున్నారు. శాంతి భద్రతలను దృష్టిలో పెట్టుకుని పంచకుల ప్రాంతంలో 144 సెక్షన్ విధిస్తున్నట్లు డీసీపీ అశోక్‌కుమార్ ప్రకటించారు. అయితే ఈ నిబంధన విషయంలో ఆయన స్పష్టత ఇవ్వకపోవడంతో అల్లర్లు ఇంకా పెచ్చుమీరాయి. 144 సెక్షన్ విధించినపుడు.. ఎవరైనా ఆయుధాలతో సంచరించినా, నలుగురైదుగురు ఒకే చోట గుమిగూడినా చర్యలు తీసుకుంటారు. ఆయుధాలతో కనిపిస్తే మాత్రమే చర్యలు తీసుకుంటామని డీసీపీ చేసిన ప్రకటన వల్లే హింస పేట్రేగిందని భావించిన హర్యానా పోలీసు శాఖ అశోక్‌కుమార్‌ను సస్పెండ్ చేసింది.

డేరా బాబాను కోర్టు దోషిగా తేల్చిన నేపథ్యంలో ఆయన అనుచరులు పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అయితే ఇది విధ్వంసకరంగా మారింది. బాబా అనుచరులు పెట్రోల్, డీజిల్ బాంబులతో తరువాయి 2లో



### రాష్ట్రానికి

## రూ.500 కోట్లు ఇస్తా

సీఎంకు మోదీ హామీ



న్యూఢిల్లీ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బిహార్ వరద ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. రూ.500 కోట్లు తరువాయి 2లో






## నాట్యపుష్కరిణి అభివృద్ధికి


## 3 కోట్లు మంజూరు

కూచిపూడి: ప్రపంచ పర్యాటకులను ఆకర్షించేలా కూచిపూడి నాట్యపుష్కరిణి నిర్మాణం జరుగుతోంది. కూచిపూడి నాట్యారామం ఛైర్మన్ కూచిభొట్ల ఆనంద్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ భాషా, సాంస్కృతిక, పర్యాటకశాఖ నిర్వహణలో 11 కోట్లతో ప్రపంచంలోని ఏ ప్రాంతంలో లేని విధంగా దీన్ని నిర్మించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. వేదాంతం వారి ధర్మచెరువులో నిర్మాణం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తొలిగా 2.50 లక్షలు మంజూరు చేసింది. అయితే ప్రపంచంలో సంగీతానికి అనుగుణంగా, వాటికి దీటుగా దీని నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదనలు రూపొందించి పనులు ప్రారంభించారు. మధురై పుష్కరిణి మాదిరిగా మెట్ల నిర్మాణం చేశారు. శాస్త్రీయ సంగీత జతులకు అనుగుణంగా నాట్యం చేసే ఆధునికమైన మ్యూజికల్ ఫౌంటెన్‌ను లేజర్ లైటింగ్‌తో చేపట్టిన పుష్కరిణి పనులు ఇటీవల నిధులలేమితో ఆగిపోయాయి. మూడు వైపులా మెట్లను మాత్రమే నిర్మించిన ఈ పుష్కరిణి పనుల నిర్వహణకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖలు తాజాగా 3 కోట్లు మంజూరు చేస్తూ పరిపాలన ఉత్తర్వులను జారీ చేసింది. ఇంకా ఆ నిధులతో చెరువులో మట్టిపనులు, కాలిబాటకు అనుగుణంగా లాన్ ఏర్పాటు, గ్రానైట్స్, ఇటుకలతో కట్టుడు పనులు, స్టెయిన్‌లెస్ స్టీలు డెస్ట్‌బిన్‌లు ఏర్పాటు వంటి పనుల నిర్వహణకు ఈ నిధులు విడుదల చేశారు. పుష్కరిణిలో పశ్చిమ దిక్కున కూచిపూడి నాట్య ఆధ్యుడైన శ్రీ సిద్ధేంద్రయోగి నట్టువాంగం చేస్తున్నట్లుగా 40 అడుగుల భారీ విగ్రహాన్ని 75 లక్షలతో నిర్మించనున్నట్లు నాట్యారామం ఛైర్మన్ కూచిభొట్ల ఆనంద్ గురువారం తెలిపారు. పుష్కరిణి చుట్టూ మధురై పుష్కరిణిలో మాదిరిగా నిర్మించిన మెట్ల చుట్టూ అందమైన నాట్య భంగిమల విగ్రహాలు, మందిరాల నిర్మాణం ఏర్పాటు చేసి ప్రపంచంలోని పర్యాటకులను ఆకర్షించేలా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. దూరప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులు, నాట్యాచార్యులు, నాట్యఅభిమానులు నాట్యాచార్యుల ఇలవేల్పును దర్శించుకున్నారు.






### టేకిట్-ఈజీ



రోజమ్మ ప్రచారాన్ని తిప్పికొట్టకపోతే మరీ రెచ్చిపోతారేమో ఆలోచించాలి!!

## ర్యాగింగ్ సంస్కృతిని విడనాడాలి

### ఆర్వీఆర్‌జేసీలో అర్బన్ ఎస్పీ




గుంటూరు: విద్యార్థులు ర్యాగింగ్ విష సంస్కృతిని విడనాడాలని అర్బన్ ఎస్పీ విజయరావు కోరారు. నగర శివారు చౌడవరంలోని ఆర్వీఆర్అండ్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాల్లో నిర్వహించిన నూతన విద్యార్థుల స్వాగతోత్సవంలో ఆయన ముఖ్య తరువాయి 2లో

మొదటి పేజీ తరువాయి

## రాష్ట్రానికి రూ.500 కోట్లు ఇస్తా

తక్షణ సహాయం ప్రకటించారు. ఈ బీభత్సంలో మరణించినవారి కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సహాయం చేస్తామని పేర్కొన్నారు. వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర బృందాన్ని పంపిస్తామని తెలిపారు. పంటలకు జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు అత్యవసరంగా సిబ్బందిని పంపించాలని బీమా కంపెనీలను కోరారు. రైతులకు సహాయం సాధ్యమైనంత త్వరగా అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఏరియల్ సర్వేలో మోదీతో పాటు బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కూడా పాల్గొన్నారు. సర్వే అనంతరం బిహార్ ఉప ముఖ్యమంత్రి సుశీల్ మోదీ, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో మోదీ, నితీశ్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలోనే తక్షణ సహాయంపై మోదీ నిర్ణయం తీసుకున్నారు. వాయు సేనకు చెందిన చునాపూర్ విమానాశ్రయంలో ఈ సమావేశం జరిగింది. మోదీ ఇక్కడి నుంచి తిరిగి న్యూఢిల్లీ వెళ్ళారు.

## ఆకలి, అవిద్య, అసమానతలు తొలిగినప్పుడే దేశ పురోగతి

మాట్లాడారు. రాజ్యాంగబద్ధ పదవిని అలంకరించిన తర్వాత అడుగుపెట్టిన తనకు అపూర్వ స్వాగతం లభించడం తనకు సంతోషంగా ఉందన్నారు.

రిటైర్డ్.. ఐయామ్ నాట్ టైర్డ్

ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన తాను ఆ పదవి స్థాయిని పెంచేందుకు కృషి చేస్తానని వెంకయ్యనాయుడు అన్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చి 40 ఏళ్లు పూర్తయ్యిందన్నారు. నేను రాజకీయాల నుంచి రిటైర్ అయినప్పటికీ ఐయామ్ నాట్ రిటైర్డ్ అంటూ తన వాగ్ధాటిని మరోసారి చాటారు. చట్టసభల్లో అర్థవంతమైన చర్చలు జరగాలని సూచించారు. ప్రతిపక్షాలకు కూడా మాట్లాడేందుకు అవకాశమివ్వాలని, అదే విధంగా ప్రతిపక్షాలు సైతం అర్థవంతమైన చర్చలకు ముందుకు రావాలని సూచించారు.

ఆకలి, అవిద్య, అసమానతలు తొలిగినప్పుడే దేశం అభివృద్ధి చెందినట్లు అన్నారు. ప్రధాని, సీఎం, మంత్రి నీతిమంతంగా ఉన్నంత మాత్రన అవినీతి లేనట్లు కాదని, కిందిస్థాయిలో కూడా పరిస్థితి మారాలన్నారు. నేటికీ కులం పేరుతోనూ, మతం పేరుతోనూ వివక్ష చూపడం సరికాదన్నారు.

అప్పట్లో సంశయించా..

విభజన బిల్లుపై చర్చ సందర్భంగా ఏపీ తరపున ఎంపీని కానప్పటికీ ఒక జాతీయ పార్టీ నాయకుడిగా ఒక రాష్ట్రంలోని ఒక ప్రాంతం గురించి రాజ్యసభలో మాట్లాడడం సరికాదని అనిపించిందన్నారు. అయినా మూడు రోజుల పాటు ఆలోచించాక రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే చూడలేక రాష్ట్రం తరపున మాట్లాడానని వెంకయ్య చెప్పారు. ఏ రాష్ట్రానికీ చేయని స్థాయిలో ఏపీకి న్యాయం చేశానని అన్నారు.

ఆ కోరిక ఉండిపోయింది ..

2020 తర్వాత ప్రజల్లో ఉండాలన్నదే తన కోరిక అని, కానీ అది తీరలేదని వెంకయ్య చెప్పారు. 2019లో భాజపాను గెలిపించాక పార్లమెంట్ సభ్యుడిగా రాజీనామా చేసి 2020 సంక్రాంతికి ఇంటికెళ్లి పండగ జరపుకోవాలని అనుకున్నాని చెప్పారు. ఆ తర్వాత సమాజ సేవలో ఉండాలన్నదే తన కోరిక అని చెప్పారు. ఈ విషయాన్ని తన భార్యకు ఎప్పుడో చెప్పానని అన్నారు. ఉప రాష్ట్రపతిగా ఎన్నికయ్యాక ఆ కోరిక తీరే అవకాశం లేకుండా పోయిందన్నారు. ఏ పదవిలో ఉన్నా తెలుగువారికి చేయాల్సింది చేస్తానని చెప్పారు.

తెలుగు భాషను రక్షించాలి ..

తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రిలిద్దరూ కలిసే ఉండాలని ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు మనసు విప్పి మాట్లాడుకుని సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలన్నదే తన ఆకాంక్ష అన్నారు. తెలుగులోనే మాట్లాడుకోవాలని, తెలుగుభాషను రక్షించుకోవాలని ఇరు రాష్ట్రాలకు సూచించారు. తెలుగును పరిపాలనా భాషగా మార్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు చెప్పారు.

ఘన సన్మానం..

అంతకుముందు వెంకయ్యనాయుడికి ఘన సన్మానం జరిగింది. గవర్నర్, సీఎం పూలమాలతో వెంకయ్యను సన్మానించారు. ఈ సందర్భంగా అభినందన సన్మాన పత్రికను, వెంకటేశ్వరస్వామి జ్ఞాపికను ముఖ్యమంత్రి అందజేశారు. సభాపతి కోడెల శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అంతకుముందు పండితులు వెంకయ్యకు వేద ఆశీర్వచనం అందించారు.

**సేవాభావం కలిగిన వ్యక్తి వెంకయ్యనాయుడు**
**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

ఉపరాష్ట్రపతి బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా స్వరాష్ట్రానికి విచ్చేసిన వెంకయ్యనాయుడుకు విజయవాడలోని గన్నవరం విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. గవర్నర్ నరసింహన్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, నేతలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వాగత ర్యాలీ ప్రారంభమైంది. ప్రత్యేక వాహనంలో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు.

లక్ష మందితో 23 కి.మీ మేర ప్రకాశం బ్యారేజీ వరకు ఈ స్వాగత ర్యాలీ కొనసాగింది. అనంతరం రాష్ట్రప్రభుత్వ ఆధ్వర్యంలో ఉపరాష్ట్రపతికి పౌర సన్మానం జరగనుంది.

ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్యనాయుడు తన రాజకీయ జీవితంలో సొంత రాష్ట్రమైన ఏపీకి ఎంతో చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో తాను అలంకరించిన అన్ని పదవులకూ వన్నె తెచ్చారని కొనియాడారు. క్రమశిక్షణకు, సేవా భావానికి మారుపేరుగా నిలిచారని చెప్పారు. ఏపీ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు పౌర సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ నరసింహన్, కేంద్రమంత్రులు అశోక్ గజపతి రాజు, సుజనా చౌదరి, సభాపతి కోడెల శివప్రసాదరావుతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ స్వతంత్ర భారత దేశంలో పుట్టి మొట్టమొదటి ఉప రాష్ట్రపతి అయిన వ్యక్తి వెంకయ్య అని చంద్రబాబు కొనియాడారు. 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న వ్యక్తి అన్నారు. తామిద్దరమూ 1978లోనే ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యామని చెప్పారు. మొదటిసారి ఎన్నికైనప్పటి నుంచే ప్రజా సమస్యలపై పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా, మూడు సార్లు కర్ణాటక నుంచి రాజ్యసభ సభ్యుడిగా, రాజస్థాన్ నుంచి ఒకసారి రాజ్యసభ సభ్యుడిగా, కేంద్రమంత్రిగా, భాజపా జాతీయ అధ్యక్షుడిగా ఇలా ఎన్నో పదువులు అలంకరించారని చెప్పారు.

ఏపీకి ఎంతో చేశారు ..

విభజన సందర్భంలో ఏపీ తరపున నిలబడిన ఏకైక వ్యక్తి వెంకయ్యనాయుడు అన్నారు. దేశ వ్యాప్తంగా పట్టణ గృహ నిర్మాణ పథకం కింద 26 లక్షల ఇళ్లను ఇస్తే ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే 5.29లక్షల ఇళ్లను మంజూరుకు చొరవ చూపారని చెప్పారు. ఉప రాష్ట్రపతి అయ్యే ముందు కూడా రాష్ట్రానికి 2.25లక్షల ఇళ్లను మంజూరుకు సంతకం చేశారని చెప్పారు. ఆయన నేతృత్వంలోనే రాష్ట్రానికి మూడు స్మార్ట్ సిటీలు వచ్చాయని చెప్పారు.

సమయపాలన.. సేవా భావం

ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఏ పదవిలో ఉన్నా ఆ పదవికే వన్నె తెచ్చారని సీఎం చంద్రబాబు అన్నారు. తెలుగులో ఏ విధంగా మాట్లడతారో హిందీలోనూ, ఆంగ్లంలోనూ అదే స్థాయిలో అనర్గళంగా మాట్లాడగల వ్యక్తి అని కొనియాడారు. ఎప్పుడూ సమయపాలన పాటించేవారని చెప్పారు. స్వర్ణభారతి ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవలందిస్తున్నారని అన్నారు. తెలుగు గడ్డపై పుట్టిన వ్యక్తికి అమరావతిలో సన్మానించడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తి వెంకయ్య అని కొనియాడారు.

## గుర్మీత్‌కు 'జడ్' కేటగిరి భద్రత రద్దు..

భద్రతాసిబ్బందిపై విరుచుకుపడ్డారు. ఈ హింసాత్మక ఘటనలో ఇప్పటి వరకు 31 మంది చనిపోగా, మరో 300 మందికి గాయాలైనట్లు తెలిసింది.

అత్యాచారం కేసులో దోషిగా తేలిన వివాదాస్పద డేరా బాబా గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌ను రోహ్‌తక్ జైలుకు తరలించడంతో ఆయనకు ఇంతవరకూ ఉన్న 'జడ్' కేటగిరి భద్రత రద్దయింది. ఈ విషయాన్ని హర్యానా చీఫ్ సెక్రటరీ దీపేందర్ సింగ్ శనివారం మీడియాకు తెలిపారు. జైలులో గుర్మీత్‌కు ప్రత్యేక సెల్, మినరల్ బాటిల్, ఒక అసిస్టెంట్ ఇవ్వనున్నారంటూ మీడియాలో వినిపిస్తున్న కథనాలను ఆయన కొట్టిపారేశారు. ఆయనను ఉంచినది జైలులో కానీ అతిథిగృహంలో కాదని తెలిపారు. సాధారణ ఖైదీలతో కలిసే గుర్జీత్ జైలులో గడపాల్సి ఉంటుందని, ఖైదీలకు ఇచ్చే ఆహారాన్ని ఆయనకు కూడా అందజేస్తారని చెప్పారు. ఆయనకు ఇంతవరకూ ఉన్న 'జడ్' కేటగిరి భద్రత ఆటోమాటిక్‌గానే రద్దవుతుందన్నారు. ఎలాంటి వీఐపీ ట్రీట్‌మెంట్ ఇచ్చే ప్రసక్తే లేదని, భద్రతా కారణాల రీత్యానే ఆయనను హెలికాప్టర్‌లో తీసుకువెళ్లడం జరిగిందని దీపేందర్ సింగ్ తెలిపారు.

గుర్మీత్ కళ్లలో కన్నీటి సుడులు

డేరా సచ్చా సౌధా గురువు గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ మాట వేదం.. ఆయన అడుగేస్తే ఓ సంచలనం.. ఎప్పుడు, ఎక్కడ ఆయన్ను చూసినా చుట్టూ భారీ భద్రతా వలయం.. ఒక్కసారి ఆయన చూపు తాకడం కోసం లక్షలాది మంది అభిమాన గణం ఎదురుచూపులు.. ఓ వీవీఐపీను పోలి ఉంటుంది ఆయన జీవితం.

ఉత్తర భారతంలో ఎంతో మంది అభిమానులను, మద్దతుదారులను కూడగట్టుకున్న ఆయన పేరు.. సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం తీర్పుతో దేశవ్యాప్తంగా మారుమోగిపోతోంది. ఇద్దరు మహిళా స్వాధ్విలపై అత్యాచారం కేసులో ఆయన్ను శుక్రవారం సీబీఐ న్యాయస్థానం దోషిగా తేల్చింది. అత్యాచారం కేసులో ఆయనకు ఈ నెల 28న శిక్ష ఖరారు చేయనుంది.

న్యాయస్థానం తీర్పుతో డేరా చీఫ్ షాక్‌కు గురయ్యారు. శుక్రవారం సాయంత్రం జైలుకు బయల్దేరి వెళ్లే ముందు ఆయన కళ్లలో కన్నీటి సుడులు తిరగాయి. సాధారణ బాబాలు, సాధువులతో పోల్చితే గుర్మీత్ అనుభవించిన జీవితం విభిన్నం. బాలీవుడ్ సినిమాల్లో నటించినా.. రాక్‌స్టార్‌గా మ్యూజిక్ వీడియోలు చేసినా.. అదో క్రేజ్..!. గుర్మీత్ జీవితంలోని పలు ఆసక్తికర విశేషాలు..

గుర్మీత్ అభిమానుల సంఖ్య లక్షల్లో ఉంటుంది. పంజాబ్, హరియాణా రాష్ట్రాల్లోని పట్టణాలు, గ్రామాల్లో ఆయనకు భారీ సంఖ్యలో మద్దతుదారులు ఉన్నారు. ఆయన కోసం ప్రాణమిచ్చేందుకు సిద్ధమని కూడా కొందరు అభిమానులు అంటూ ఉంటారు.

రాజకీయంగానూ గుర్మీత్ బలాఢ్యులే. 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో హరియాణాలో ఆయన భాజపాకు మద్దతు ప్రకటించారు. డేరా సచ్చా సౌధా నిర్వహించిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రముఖ నేతలతో పాటూ హరియాణా ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ కట్టర్ కూడా పాల్గొన్నారు. ఇక పంజాబ్‌లో అప్పట్లో భాజపా-అకాళీదళ్ ప్రభుత్వానికి ఆయన మద్దతు ప్రకటించారు.

2008లో గుర్మీత్ లక్ష్యంగా దాడి జరిగింది. అప్పటి నుంచి ఆయన జడ్ ప్లస్ కేటగిరీ కింద సెక్యూరిటీ పొందుతున్నారు. బుల్లెట్ ప్రూఫ్ కార్లలో చక్కర్లు కొడుతున్నారు.

తొలి రోజు జైల్లో గుర్మీత్ యోగాతో తన రోజును ప్రారంభించారు. దీన్ని బట్టి ఆయనకు రోజూ యోగా చేసే అలవాటు ఉన్నట్లు తెలుస్తోంది. యోగా అనంతరం టీ, రెండు ముక్కల బ్రెడ్‌ను గుర్మీత్ ఆహారంగా తీసుకుంటారని తెలిసింది.

## నంద్యాలలో తెదేపాకు మంచి మెజార్టీ ఖాయం

బోతున్నామని.. తెదేపాకు భారీ మెజార్టీ గెలుస్తుందని సర్వేలు స్పష్టం చేస్తున్నాయన్నారు. కాకినాడ ఎన్నికల్లో నేతలంగా కలిసికట్టుగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. మిత్రపక్షం భాజపా అభ్యర్థుల గెలుపనకు కూడా కృషి చేయాలన్నారు. ప్రచారానికి ఇంకా మూడు రోజులే ఉన్నందున.. నేతలు క్షేత్రస్థాయిలో ప్రచారవేగం పెంచాలని, మూడేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

## అగ్రిగోల్డ్ ఆస్తులను కబళించేందుకు కుట్ర

పెద్దలు కుట్రలు పన్నుతున్నారని అగ్రిగోల్డ్ బాధితుల సంఘం గౌరవ అధ్యక్షులు దోనేపూడి శంకర్ అన్నారు. విజయవాడలోని అజిత్‌సింగ్‌నగర్ కృష్ణాహోటల్ కూడలిలో జరిగిన అగ్రిగోల్డ్ బాధితుల ఆందోళనలో ఆయన మాట్లాడారు. అగ్రిగోల్డ్ ఆస్తులను వేలం వేసి ఖాతాదారులకు చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించినప్పటికీ ప్రభుత్వం కావాలనే జాప్యం చేస్తోందన్నారు. ఆత్మహత్యలు చేసుకున్న వారికి పరిహారం చెల్లిస్తామని గత మార్చి నెలలో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటించిన ప్రభుత్వం ఇంత వరకు ఇవ్వలేదన్నారు. వెంటనే ఖాతాదారులకు న్యాయం చేయాలని లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు కె.వి.భాస్కరరావు, అగ్రిగోల్డ్ ఏజెంట్లు మురళీ, రాంబాబు, నరసింహరావు, ఎ.రమేష్, పుష్పావతి తదితరులున్నారు.

## అనుసంధాన రహదారి పనులు వేగవంతం చేయండి

సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మాణం జరుగుతున్నందున ఎటువంటి ఇబ్బంది కలుగకుండా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. మల్కాపురం వద్ద గ్రామీణ నీటిసరఫరా శాఖకు సంబంధించిన పంపుహౌస్, మందడం ఎస్సీకాలనీ వద్ద నీటిని సరఫరా చేస్తున్న పంప్‌హౌస్‌లు సీడ్‌యాక్సిస్ రోడ్డు నిర్మాణానికి అడ్డంకిగా ఉన్నందున వాటిని తొలగించి అక్కడకి సమీపంలోనే మరో ప్రదేశంలో వాటిని నిర్మించాలని కోరారు. ఆమె వెంట ఏడీసీ ఇంజినీరు టి.మోజెస్ కుమార్, డీఈఈ వై.కృష్ణయ్య, నాగార్జున, నిర్మాణ సంస్థ ప్రతినిధి వెంకటేశ్వర్లు, పీఎంసీ టీం లీడరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.1.75 కోట్లతో అభివృద్ధి పనులు

భారతీదేవి, జడ్పీటీసీ సభ్యురాలు జయలక్ష్మి తెలిపారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో భారతీదేవి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. మొత్తం విడుదలైన నగదులో ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్‌కు కొంత చెల్లించాల్సి ఉంటుందని, కొంత కార్యాలయ నిర్వహణకు ఖర్చు అవుతాయని వివరించారు. ప్రతి ఎంపీటీసీ సభ్యునికి రోడ్డు కోసం రూ. 5 లక్షలు, అంగన్‌వాడీ కేంద్రం కూడా నిర్మిస్తాంటే రూ. 7 లక్షలు చొప్పున కేటాయిస్తున్నామని, ఏ రోడ్డు వేయాలో చెప్పాలని ఎంపీటీసీ సభ్యులకు సూచించారు. ఐకేపీ ఏపీవో సమాధానం మాట్లాడుతున్న సమయంలో స్త్రీ నిధి నుంచి డ్వాక్రా మహిళలు రుణంగా తీసుకున్న సొమ్మును బ్యాంకుల్లో తిరిగి చెల్లించేసినా డబ్బు కట్టాలంటూ బ్యాంకుల నుంచి నోటీసులు వస్తున్నాయని చిలువూరు ఎంపీటీసీ సభ్యురాలు కొమరాబత్తిన నాగేంద్రం సమావేశం దృష్టికి తెచ్చారు. ఇలా రావడంతో యానిమేటర్లు సరిగా రికార్డులో నమోదు చేయకపోవడమేనన్నారు. యానిమేటర్ల విధుల నిర్వహణపై జడ్పీటీసీ సభ్యురాలు జయలక్ష్మి కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్వాక్రా సంఘాలతో, యానిమేటర్లతో సమావేశం నిర్వహించాలని ఎంపీడీవో వీరాంజనేయులు సూచించారు. ఏవో అక్తర్‌హుస్సేన్, ఎంఈవో కె.శ్రీనివాసరావు, సీడీపీవో సుజాత, గృహ నిర్మాణ శాఖ ఏవో బాషా, తహసీల్దార్ మల్లి స్వర్ణలతమ్మ, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ సంస్కృతిని విడనాడాలి

ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాలల్లో సీనియర్ విద్యార్థులు జూనియర్లను తమ్ముళ్లు, చెల్లెళ్లుగా భావించి, మార్గ నిర్దేశనం చేయాలని చెప్పారు. ర్యాగింగ్‌తో ఎంతోమంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ఇది బాధాకరమన్నారు. ప్రేమ పేరుతో కొందరు పార్కులు, బస్టాండ్ తదితర ప్రాంతాల్లో సంచరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ఆశలను దృష్టిలో ఉంచుకోవాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. మరో అతిథి బీసీసీఐ సెలక్షన్ కమిటీ ఛైర్మన్ ఎంఎస్‌కే ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టించి పనిచేసే తత్వాన్ని అలవరచుకోవాలని చెప్పారు. విజయం ఏ ఒక్కరి సొత్తు కాదని, ఇతరులను అనుకరించకుండా, సొంత నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. సీనియర్ సివిల్ జడ్జి తేజోవతి మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాని సాధనకు కృషి చేయాలని కోరారు. మన దేశంలో ఉన్నత విద్యనభ్యసించి, విదేశాల్లో ఉద్యోగాలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రేమ, ర్యాగింగ్, మత్తు పదార్థాలు యువతను చెడు దారిలో నడిపిస్తున్నాయని తెలిపారు.

మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ కష్టపడి చదువుకున్న విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. అతిథులను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు అందజేసింది. కళాశాల అధ్యక్షులు డాక్టర్ బసవపున్నయ్య, కార్యదర్శి గోపాలకృష్ణ, ప్రిన్సిపల్ కోట శ్రీనివాసు, రిజిస్ట్రార్ శ్రీనివాసరావు, కొల్లా శ్రీనివాసరావు తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. చివరగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి.

## గ్రామీణులలో వృత్తి నైపుణ్యాత పెంపొందించాలి

పర్లాఖెముండి :గ్రామీణ నిరుద్యోగులు, మహిళలకు వివిధ వృత్తులలో పూర్తిస్థాయి నైపుణ్యత కల్పించాలని, వారి ఉపాధి అవ కాశాలు పెంపొందించాలని జాతీయ ఉపాది కల్పన విభాగం(మినిస్ట్రి ఆఫ్ రూరల్ డెవలప్ మెంట్ విభాగం) డైరెక్టర్ కె.ఎన్.జనార్దన్ అన్నారు. ఆయన పర్లా ఖెముండి వచ్చారు. ఆంధ్రాబ్యాంకు నిర్వహిస్తున్న గ్రామీణ ఉపాధి కల్పన కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జాతీయస్థాయిలో వివిధ బ్యాంకులు 586 కేంద్రాలలో ఇలాంటి శిక్షణకేంద్రాలు నిర్వహిస్తున్నాయని చెప్పారు. ఒక్కోకేంద్రంలో ఏటా కనీసం 500 మందికి శిక్షణ ఇవ్వాలన్నది లక్ష్యంగా వివరించారు. వెనుకబడిన గజపతి జిల్లాలో ప్రజల అవసరాలను గుర్తించి నిరుద్యో గులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు.

కార్య క్రమంలో ధబాయిప్రధాన్, ఎన్.చంద్రశేఖర్, కె.శ్రీనివాస్, రవీంద్రనాథ్ ప్రధాన్, నవీన్‌సాహు, నబార్డ్ ఎ.జి.ఎమ్ ఎస్.పాల్, చింతామణిబుయ్యా తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు దసరా కానుక

### 7వ వేతన సంఘం జీతాలు

గోపాలపూర్ : రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు శుభవార్త. దసరా కానుకగా 7వ వేతన సంఘం జీతాలు అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయిం చింది. దీనికి సంబంధించిన దస్త్రం ముఖ్య మంత్రి కార్యాలయంలో ఉంది.

దీనికి త్వరలో నవీన్ ఆమోదముద్ర వేయనున్నారని ఆర్థికశాఖ వర్గాలు తెలిపాయి. కేంద్రం 7వ వేతన సంఘం జీతాలు అమలు చేసి 18 నెలలైంది. రాష్ట్రంలో ఏమేరకు పెంచాలన్న విషయమై అధ్యయనం చేయడానికి అదనపు ప్రధాన కార్యదర్శి ఆర్.బాల కృష్ణన్ అధ్యక్షతన అయిదుగురు సభ్యులతో ఫిట్‌మెంట్ కమిటీ ఏర్పాటైంది. ఇటీవల కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఉద్యోగుల ప్రస్తుత వేతనంపై 23 శాతం పెంచాలని సూచించింది.


## విభిన్న సంస్కృతులపై యువతకు శిక్షణ

కర్నూలు : యువత ఆలోచనా విధానానికి అనుగుణంగా వివిధ దేశాల సంస్కృతులపై తర్ఫీదు ఇస్తామని అంతర్జాతీయ యువ సాధికార సంస్థ సంచాలకుడు కింగ్‌శాంగ్ హాంగ్ అన్నారు. మౌర్యఇన్‌లోని దర్బార్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో యువ పారిశ్రామికవేత్త టీజీ. భరత్‌తో కలిసి పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇలాంటి శిక్షణ ద్వారా యువతలో విభిన్న ఆలోచనలు నైపుణ్యాలు వెలుగులోకి వస్తాయన్నారు.

యువత ఆశయాలకు అనుగుణంలో వివిధ దేశాల సంప్రదాయాలపై శిక్షణ ఇచ్చి.. వారి నైపుణ్యతను పెంచేందుకు సంస్థలో ఒప్పందం కుదుర్చు కున్నట్లు తెలిపారు. ఇప్పటికే సంస్థ 92 దేశాల్లో కార్యకలాపాలు సాగుతున్నాయని వెల్లడించారు.

## ప్రజల్లోకి వెళ్లండి.. ప్రగతిమాట చెప్పండి

### సాకె శైలజానాథ్ సూచన



బళ్లారి : ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించి ప్రజాభిమానాన్ని చూరగొనాలని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాకె శైలజానాథ్ పిలుపునిచ్చారు.

స్థానిక అల్లం భవనంలో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.

పార్టీ కార్యకర్తలు పదవులు లభించలేదని నిరాశ చెందవద్దన్నారు.

క్రమశిక్షణతో పని చేస్తే భవిష్యత్తులో గుర్తింపు లభిస్తుందన్నారు. నేతల మధ్య భిన్నాభిపాయాలు ఉండటం సహజం. వాటిని మన సులో ఉంచుకుని పార్టీకి ద్రోహం చేయొద్దని హితవు పలికారు. వచ్చే నెల ముఖ్యమంత్రి సిద్ధరామయ్య బళ్లారి జిల్లాలో అభివృద్ధి పనుల శంకుస్థాపనకు విచ్చేస్తున్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన సూచించారు.

సమావేశంలో కేపీసీసీ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు ఎస్.ఆర్. పాటిల్, మంత్రి సంతోష్ లాడ్, శాసనసభ్యులు ఎన్.వై.గోపాలకృష్ణ, తుకా రాం, విధాన పరిషత్తు సభ్యుడు అల్లం వీర భద్రప్ప, బుడా అధ్యక్షుడు ఆంజనేయులు, సూర్య నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### తలాక్‌పై న్యాయస్థానం తీర్పుపై మా ఘోరో హర్షం

సిమిలిగుడ : మూడుసార్లు తలాక్‌పై సర్వోన్నత న్యాయ స్థానం ఇచ్చిన తీర్పుపై కొరాపుట్ జిల్లా మా ఘోరో సంస్థ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మా ఘోరో సంస్థ ఆధ్వర్యంలో సాంస్కృతిక మండపంలో మహిళలంతా పాల్గొని కొవ్వొత్తులు వెలిగించి ఆనందం వ్యక్తం చేశారు. ముస్లిం మహిళలకు న్యాయం జరిగేలా తలాక్‌ను రద్దు చేయడం అవసరమని, మహిళలకు గౌరవం దక్కిందని పేర్కొన్నారు. సంజుక్తా సాహు, సలహాదారులు షేక్ ఇబ్రహిమ్, అజయ్ సాహు, షహిదా తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ పరిశోధనపై ప్రత్యేక దృష్టి

రాయగడ : రాష్ట్రంలో సైన్స్, అంతరిక్ష విజ్ఞానానికి సంబంధిత అంశాలపై పరిజ్ఞానం పెంపొందించుకోవాలన్న ఔత్సాహికుల కోసం ఒడిశా ప్రభుత్వం చొరవ చూపుతోంది. శాస్త్రీయ పరిశోధనపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలో కొత్తగా మూడుచోట్ల ప్లానిటోరియంలతోపాటు అయిదుచోట్ల సైన్స్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు నవీన్ సర్కార్ పేర్కొంది. రాజధానిలో జరిగిన ఒడిశా విజ్ఞాన అకాడమీ సన్మాన సభలో ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఈ విషయాన్ని వెల్లడించడం గమనార్హం.

ఈ సందర్భంగా మాట్లాడిన నవీన్ గోపాలపూర్, రాయ గడ, బరిపదలో ప్లానిటోరియంల ఏర్పాటుతోపాటు ఝార్సుగుడ, కేంఝర్, గోపాలపూర్, కేంద్రపడ, జయపురంలలో అయిదు సైన్స్ కేంద్రాలను ప్రారంభించనున్నట్లు చెప్పడం విశేషం. 2015, 2016లో ఒడిశా విజ్ఞాన్ అకాడమీ 28 మంది ఒడియా శాస్త్రవేత్తలను సన్మానించినట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పుడీ కొత్త సైన్స్ కేంద్రాలు, ప్లానిటోరియంలు సైన్స్, పరిశోధనా రంగాల్లో రాణించాలనుకుంటున్న చిన్నారులకు, ఔత్సాహికులకు ఎంతగానో దోహద పడనున్నాయని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం.



# 9న జాతీయ లోక్‌అదాలత్



నెల్లూరు : జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థల పిలుపుమేరకు.. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 9వ తేదిన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా పేర్కొన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అపరిష్కృత కేసులు సహా ఎక్కువ కేసుల పరిష్కారానికి ఈ లోక్ అదాలత్‌ను వినియోగించుకుని సహకరించాల్సిందిగా ఆయన తెలిపారు. అన్ని రాజీ ఆమోద యోగ్యమైన సివిల్, క్రిమినల్, కుటుంబ వివాదాలు, మోటారు వాహన ప్రమాద కేసులు పరిష్కరిస్తామని కక్షిదారులు తద్వారా సత్వర న్యాయం పొందవచ్చన్నారు. న్యాయసేవాధికార సంస్థ కార్య దర్శి పిజే. సుధ మాట్లాడుతూ సెప్టెంబరు 9న జిల్లాలోని అన్ని మండలాలలో జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తామని జిల్లా వ్యాప్తంగా ఉన్న కక్షిదారులు, పలు సంస్థల అధికారులు, ఫైనాన్స్ కంపెనీలు, బ్యాంకుల, పోలీసుల అధికారులు కేసుల పరిష్కారంలో సహకారం అందించాలన్నారు. ప్రసార మాధ్యమాలు జాతీయ లోక్ అదాలత్ విజయవంతానికి ప్రచారం నిర్వహించాలని కోరారు. ఈ లోక్‌అదాలత్‌లో పరిష్కారం అయ్యే కేసులకు రుసుము రాయితీలు ఉంటాయని, ప్రీలిటికేషన్ కేసులు కూడా పరిష్కరిస్తారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఘనంగా తిరుచ్చి వేడుకలు

బేతంచెర్ల: మండల పరిధిలోని ఆర్‌ఎస్ రంగాపురం శివారులో వెలిసిన మద్దిలేటి నరసింహస్వామి ఆలయంలో తిరుచ్చి వేడుకలను ఘనంగా నిర్వహించారు.


ఈవో ప్రసన్నలక్ష్మి, ఆలయ ఛైర్మన్ ఎల్లనాగయ్య ఆధ్వర్యంలో నరసింహస్వామి దేవాలయంలో వరసిద్ధి వినాయక స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి, అమ్మవారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక పల్లకీలో ఆలయ పరిసరాల్లో వూరేగింపు నిర్వహించారు.

# విజయవాడ ప్రాంతీయ వార్తలు

## వరితోపాటు
## కంది,పెసలు,మినుము పంటలను ప్రోత్సహించాలి

నెల్లూరు : జిల్లాలో వరి సాగుతోపాటు కంది, పెసలు, మినుములు తదితర పంటలు వేసే విధంగా జిల్లా వ్యవసాయ శాఖ, వ్యవసాయ అనుబంధ శాఖాధికారులు రైతులను ప్రోత్సహించాలని, వారిని చైతన్య పరచాలని జేసీ-2 వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయశాఖ జేడీ కార్యాలయంలో రైతు కోసం ప్రాజెక్ట్ అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

రైతులకు ఆధునిక పద్దతుల్లో వ్యవ సాయం చేసే విధానాన్ని తెలిపి వారికి అధిక దిగుబడులు వచ్చేలా చూడాలన్నారు. భూసార పరీక్షలు, సూక్ష్మపోషకాల వినియోగం, చెత్త నుంచి ఎరువు తయారు చేసుకోవడంపై వారికి శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ జేడీ చంద్ర నాయక్, ఆచార్య



ఎన్జీరంగా వ్యవసాయ పరిశోధనా సంస్థ శాస్త్రవేత్త గజనన్, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## చినుకు పడితే చిత్తడే

పగిడ్యాల: మండల పరిధిలోని లక్ష్మాపురం, ప్రాతకోట, గ్రామాల్లో చినుకు పడితే రహదారులు చిత్తడి చిత్తడిగా మారుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ప్రధాన సీసీ రహదారులపై వర్షపు నీరు నిల్వ ఉండి పాదచారులకు సైతం తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఈ నీరు నిల్వ ఉండటంతో దోమలు అధికమై రోగాల బారిన పడే అవకాశం ఉందని సంబంధిత అధికారులు స్పందించి నీరు నిల్వ వుండకుండా చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై ఈవోఆర్‌డీ చంద్రశేఖర్‌ను వివరణ కోరగా ఏడు పంచాయితీలకు గాను ఇద్దరే కార్యదర్శులు ఉన్నారని త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

## గణేషుడికి ప్రత్యేక పూజలు



పగిడ్యాల: మండల పరిధిలోని లక్ష్మాపురం, పాతకోట, పగిడ్యాల, నెహ్రూనగర్ గ్రామాల్లో వినాయకచవితి వేడు కలు ఘనంగా నిర్వహించారు. మహిళలు అధికసంఖ్యలో పాల్గొని గణేశుడికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. మండల వ్యాప్తంగా మొత్తం 78 విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు ముచ్చుమర్రి ఎస్సై బాల నర్సింహులు తెలిపారు.

## శిల్పా చక్రపాణిరెడ్డిపై రౌడీషీట్ తెరవాలి

### - సోమిశెట్టి డిమాండు

కర్నూలు : తెదేపా మద్దతుదారుడు అభిరుచి మధును దురాషేలాడుతూ దౌర్యన్యానికి పాల్పడిన వైకాపా నాయకుడు శిల్పా చక్రపాణి రెడ్డిపై రౌడీషీట్ తెరవాలని తెదేపా జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి డిమాండు చేశారు. పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు వైకాపా నాయకులు ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలు విజ్ఞతతో అభివ ృద్ధి వ్కెపే మొగ్గు చూపి తెదేపాకే ఓటు వేశారని తెలిపారు. శిల్పా సోదరులు గతంలోనే తమకు గిట్టని వారిపై అనవసరంగా 18 రౌడీషీట్లు తెరిపించారని ఆరోపించారు. వ్కెకాపా అధినేతనే పెద్ద రౌడీ అని ఆయనలాగానే వారి పార్టీ నేతలు వ్యవహరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే శిల్పా చక్రపాణిరెడ్డిపై సెక్షన్ 307 కింద కేసు నమోదయ్యిందని ఇలాంటి దౌర్జన్యకారులపై తప్పకుండా రౌడీషీట్ తెరవాలన్నారు. భూమా నాగిరెడ్డిపై ఓడిపోతే సన్యాసం తీసుకుంటానని ప్రకటించిన శిల్పా మోహన్‌రెడ్డి, ఇప్పుడూ అదే పాట పాడుతున్నారని, ఎన్నిసార్లు ఆయన సన్యాసం తీసుకుంటారని ఎద్దేవా చేశారు. కర్నూలు శాసనసభ్యులు ఎస్వీ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అభివ ృద్ధి, భూమా కుటుంబంపై సానుభూతితోనే మహిళలు పెద్ద ఎత్తున పోలింగ్‌లో పాల్గొని తెదేపా అభ్యర్థికి అండగా నిలిచారని తెలిపారు.

అభిరుచి మధుపై దాడి, కారు ధ్వంసం చేశాకే, ఆయన భద్రత చర్యల్లో భాగంగా అంగరక్షకుడు గాలిలోకి కాల్పులు జరిపారని తెలిపారు. తెదేపా నాయకులు పర్వేజ్, అల్లా బకాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎలీసా పరీక్షతోనే డెంగీ నిర్ధారణ

అద్దంకి : 'ఎలీసా' పరీక్ష ద్వారానే 'డెంగీ' నిర్ధారణ సాధ్యమవుతుందని, ప్రజలు కంగారుపడాల్సిన అవసరం లేదని జిల్లా ఇన్‌ఛార్జి వ్కెద్యారోగ్య అధికారి డాక్టర్ సురేష్ కుమార్ పేర్కొన్నారు. అద్దంకి పట్టణంలోని కళా మందిర్ ఎదుట చిన్నారి జ్వరంతో మృతిచెందడంతో జిల్లా వ్కెద్యాధికారులు, మలేరియా అధికారుల బృందం, మోదేపల్లి, మేదరమెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది స్పందించారు. అద్దంకి, మణికేశ్వరం, ద్వారకా నగర్, కలవకూరు, ధర్మవరం, శంఖవరప్పాడు గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. చిన్నారి మ ృతిచెందిన ప్రాంతంలో ఇంటింటా తిరిగి జ్వర పీడితులను గుర్తించేందుకు సర్వే నిర్వహించారు. సురేష్ కుమార్ మాట్లాడుతూ రెండు పీహెచ్‌సీల సిబ్బందిని సమన్వయం చేసి అంటు రోగాలు వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టామన్నారు. నగర పంచాయతీ అధికారుల్ని సమన్వయం చేసుకుంటూ దోమల కారకాలను గుర్తించి ప్రబలకుండా ఫాగింగ్ చేయిస్తామన్నారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలిసి జ్వరాల తీవ్రత తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో జనవరి నుంచి ఆగస్టు వరకు 130 డెంగీ కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఆరు నెలల లోపు పిల్లలకు డెంగీ జ్వరం రాదన్నారు. మార్టూరు, దర్శి ప్రాంతాల్లో డెంగీ, మలేరియా, టైఫాయిడ్ కేసులు అధికంగా నమోదయ్యాయని తెలిపారు. అద్దంకి సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల గణాంకాలను పరిశీలిస్తే ఒక డెంగీ, 34 టైఫాయిడ్ కేసులు నమోదైనట్లు చూపారన్నారు. గుంటుపల్లి పీహెచ్‌సీ పరిధిలోని బల్లికురవ మండలం సూరేపల్లిలో ఇరువురు సోదరులకు మలేరియా జ్వరం ఉన్నట్లు నిర్ధారించామన్నారు. ఆయనతోపాటు జిల్లా అపెడమిక్ అధికారి నాగరాజు, హరిప్రసాద్, నీలం రామ కోటేశ్వర రావు, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఆబూసాలేహ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టువిధుల బహిష్కరణ

నెల్లూరు : ఏపీలోని 13జిల్లాల న్యాయవాదుల జేఏసీ పిలుపుమేరకు నెల్లూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి. ఫణిరత్నం, రోజారెడ్డిల నేత ృత్వంలో కోర్టు ఆవరణలో నిరసన వ్యక్తంచేశారు. 2012కు ముందు అపరిష్క ృత కేసుల పరిష్కారానికి హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులు న్యాయవాదులపై ఒత్తిడి పెంచేదిగా ఉందన్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ.. ఈ ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## ఇసుక రవాణాకు ఆటంకం లేకుండా చర్యలు

**కమిటీ సమావేశంలో కలెక్టర్ వినయ్‌చంద్**



ఒంగోలు : జిల్లాలో గుర్తించిన రేవుల నుంచి ఇసుక తవ్వకాలు, రవాణాకు ఎలాంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వినయ్ చంద్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో నిర్వహించిన జిల్లా ఇసుక కమిటీ సమావేశంలో మాట్లాడారు. ప్రత్యేక అధికారులను రేవుల వద్ద నియమించి అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం చేపడుతున్న మేజర్ పనులకు ఇసుక ఎంత అవసరమో తెలుసుకొని తదనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. వినియోగదారులతో మాట్లాడి ఇసుక ధరలపై విచారణ చేపట్టాలన్నారు. లబ్ధిదారుల నుంచి మాటలను కైజాలా యాప్‌లో అప్‌లోడు చేయాలన్నారు. నిర్ణీత ధరలకు లోబడి అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలు ఉంటే పరిష్కార వేదిక టోల్‌ఫ్రీ నంబరు 1100కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. సమావేశంలో గనులశాఖ ఏడీ రామచంద్రరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ సంజీవరెడ్డి, ఒంగోలు ఆర్డీవో కమ్మ శ్రీనివాసరావు, గ్రౌండ్‌వాటర్ డీడీ నాగమల్లేశ్వరరావు, అదనపు ఎస్పీ ఉదయరాణి, ఎంవీఐ గోపీనాయక్, జలవనరుల శాఖ ఈఈ రాజన్ననాయుడు, మార్కాపురం ఏడీ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# ఈఏడాది నేత్ర దాన లక్ష్యం1000

కర్నూలు : ఈ ఏడాది 1000 నేత్రాలను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సమన్వయకర్త డాక్టర్ ఆంజనేయులు అన్నారు. ప్రాంతీయ కంటి ఆసుపత్రిలోని సమావేశమందిరంలో నేత్రదాన పక్షోత్సవాల సందఠరేగా డాక్టర్ గీత, డాక్టర్ విజయ్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందఠరేగా ఆంజనేయులు మాట్లాడుతూ 790 నేత్రాలు సేకరించి రాష్ట్రంలో మొదటిస్థానంలో ఉన్నామని ఈ ఏడాది లక్ష్యం 690 ప్రభుత్వ లక్ష్యంకాగా ఇప్పటికే 304 సేకరించామన్నారు. ప్రజల్లో నేత్రదానం గురించి విస్త ృత ప్రచారం నిర్వహించి మరింత మంది నేత్రదానం చేసేలా ఈనెల 25 నుంచి సెప్టెంబరు 8 వరకు జిల్లావ్యాప్తంగా నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజల్లో నేత్రదానంపై మరింత అవగాహన కల్పించేందుకు ఈనెల 26న రేడియోలో కార్యక్రమంతోపాటు దేవనకొండ, ఎమ్మిగనూరు, డోన్, బండి ఆత్మకూరు, మిడ్తూరు, బనగానిపల్లె, ఆలూరు, కోడుమూరు, ఆళ్లగడ్డ, పత్తికొండ, పాణ్యం, ఆత్మకూరు, నందికొట్కూరు వంటి పట్టణాలలో సీహెచ్‌సీ, పీఖిహెచ్‌సీ, పాఠశాలలో అవగాహన సదస్సులు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ విద్యా సంవత్సరం పాఠశాల విద్యార్థులకు 6వ తరగతి నుంచి 10 తరగతి విద్యార్థులకు 6000 వేల మందికి కళ్లజోళ్లు ఇవ్వాలనే లక్ష్యంగా పెట్టుకొన్నామని ఇప్పటికే 800 మందికి ఇచ్చామని మార్చిలోగా లక్ష్యాలను పూర్తి చేస్తామని వివరించారు.

## ఆచార్య అమెరికా యాత్ర
# డిసెంబరులో విడుదలకు సన్నాహాలు

మంత్రాలయం : మంచు విష్ణుతో చిత్రీకరిస్తున్న చిత్రం ఆచార్య అమెరికా యాత్ర డిసెంబర్ 14న విడుదలకు సన్నాహాలు చేస్తున్నట్లు చిత్ర దర్శకుడు జి.నాగేశ్వరరెడ్డి తెలిపారు. రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్న అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఇప్పటికే 60 శాతం చిత్రీకరణ పూర్తయిందన్నారు. చిత్రీకరణలో భాగంగా తీసిన ఫైట్‌లో విష్ణుకు ప్రమాదం జరిగిందన్నారు. ప్రస్తుతం బాగున్నారని చెప్పారు. మూడో షెడ్యూల్‌ను వచ్చే నెల 22 నుంచి అమెరికాలో ప్రారంభిస్తున్నట్లు వివరించారు. ఈ చిత్రంలో కథానాయికిగా ప్రగ్యా జైశ్వాల్, బ్రహ్మానందం, కోట శ్రీనివాసరావు, ప్రభా శీను, పృథ్వీ, ప్రవీణ్ నటిస్తున్నారన్నారు. చిత్రం పూర్తిగా హాస్యంతో కూడి ఉంటుం దన్నారు. సంగీతం తమన్ సమకూరుస్తున్నారన్నారు. ఈ చిత్రం అనంతరం విష్ణుతోనే 'అనుభవించు రాజ' చిత్రం నిర్మిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కథను



సిద్ధం చేశామన్నారు. సంక్రాంతి నుంచి షూటింగ్ ప్రారంభమవుతుందన్నారు. ఈయన వెంట నాగిరెడ్డి, రజాక్, శ్రీకాంత్, మద్దిలేటి, వెలుగు అధికారి శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## ఆసుపత్రిలో జూనియర్ వైద్యులకు రక్షణ కల్పించాలి

కర్నూలు : సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వర్తిస్తున్న హౌస్‌సర్జన్‌లపై రోగుల సహాయకులు దాడులకు పాల్పడకుండా రక్షణ కల్పించాలని హౌస్‌సర్జన్ విద్యార్థి సంఘం నాయకులు సతీష్, ధీరజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో హౌస్‌సర్జన్లపై జరిగిన దాడిని నిరసిస్తూ వ్కెద్య విద్యార్థులు నల్ల గుడ్డలు ముఖానికి కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందఠరేగా వ్కెద్య విద్యార్థి నాయకులు మాట్లాడుతూ వ్కెద్యం కోసం ఆసుపత్రికి వచ్చే రోగులకు రాత్రి పగలు అన్న తేడా లేకుండా సేవలు అందిస్తున్నామని అలాంటిది తమపై కొందరు రోగులు, వారి సహాయకులు దాడులు చేస్తున్నారని ఆవేదన చెందారు. గురువారం రాత్రి అత్యవసర విభాగంలో హౌస్‌సర్జన్‌లపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాత్రిళ్లు ఇక్కడ రక్షణ సిబ్బంది తక్కువ సంఖ్యలో ఉంటారని ఔట్‌పోస్టులోనూ ఒక్కరే పోలీసు ఉన్నారని తమపై దాడులు జరిగితే నియంత్రించే వారే లేరని వాపోయారు. రాత్రిళ్లు విధులు నిర్వర్తించాలంటేనే భయంగా ఉందన్నారు. ఇప్పటికైనా ఆసుపత్రి అధికారులు తమకు రక్షణ కల్పించాలని ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ చంద్రశేఖర్ ద ృష్టికి తెచ్చారు.

ఈ సందర్భంగా పర్యవేక్షకులు మాట్లాడుతూ ఎస్పీ ద ృష్టికి తీసుకెళ్లి రక్షణ కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం హౌస్‌సర్జన్లు పర్యవేక్షకుల నేత ృత్వంలో అడిషనల్ ఎస్పీని వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్కెద్య విద్యార్థులు వంశీ, రాజ్‌కుమార్, భార్గవ్, మాధురి తదితరులు పాల్గొన్నారు .

# అడవి పందుల దాడుల నుంచి రక్షణ కల్పించాలి

ఆత్మకూరు : అడవి పందుల దాడి నుంచి మొక్కజొన్న రైతులకు రక్షణ కల్పించాలని పాములపాడు మండలం ఇస్కాల గ్రామ రైతులు కోర్టును ఆశ్రయించారు. బాధిత రైతులు సీనియర్ సివిల్ జడ్జి చిన్నబాబుకు తమ సమస్యను వివరించారు. అడవి పందులను చంపితే నేరమని, అవేమో పంటలను సర్వనాశనం చేస్తున్నాయని మొరపెట్టుకున్నారు. మూడేళ్లుగా పంటలు నాశనం చేస్తున్నా కొద్ది మందికి తప్ప పరిహారం అందలేదని తెలిపారు. దీంతో పంటలకు ఎలాంటి రక్షణ చర్యలు కల్పించగలరో తెలియజేయాలని ఆత్మకూరు రేంజర్ బాలసుబ్బయ్యను జడ్జి కోరారు. ఈ విషయాన్ని డీఎఫ్ఓ ద ృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు. అడవి పందులకు హాని కలగకుండా, రైతుల పంటలకు నష్టం జరగకుండా ఏ ఏ ఏర్పాట్లు చేయవచ్చో తెలపాలన్నారు. శనివారం రైతులతో పాటు అటవీ అధికారులు లోక్ అదాలత్‌లో పాల్గొనాలని సూచించారు.

నష్టపరిహారం కోసం అటవీశాఖకు దరఖాస్తు చేసుకుని పరిహారం అందని రైతులు ఎవరైనా ఉంటే లోక్‌అదాలత్‌లో తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సుధాకర్‌రెడ్డి సిబ్బంది, బాదిత రైతులు పాల్గొన్నారు.

## అజరామరమైంది వేమన సాహిత్యం

నెల్లూరు : అజరామరమైంది వేమన సాహిత్యమని.. చిరకాలం ప్రజల నాల్కలపై పలికబడేవి.. చక్కటి నీతిని బోధించేవి వేమన పద్యాలేనని శాసన మండలి సభ్యులు విఠపు బాలసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. టౌన్‌హాల్‌లోని జూనియర్ రేబాల లక్ష్మీనరసారెడ్డి స్మారక భవనంలో వర్ధమాన సమాజం ఆధ్వర్యంలో వేమన జయంతి సాహిత్య సభ జరిగింది. ఈ సభలో ఆయన 'వేమన నీతులు- హాస్యం' అనే అంశంపై ఉపన్యసించారు. వేమన పామరులు సైతం అర్థంచేసుకునే రీతిలో తేట తెలుగు పద్యాలతో నీతిని తెలియజెప్పారన్నారు. హాస్యాన్ని జోడించిన పద్యాలు మనస్సులకు హత్తుకునేలా చిరకాలం ప్రజల హృదయాలలో నిలిచి ఉంటాయన్నారు. ఈ సందఠరేగా వర్ధమాన సమాజం కార్యదర్శి, కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు డైరెక్టర్‌గా ఎన్నికైన మజ్జిగ ప్రభాకర రెడ్డిని నిర్వాహకులు, ముఖ్య అతిథులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రజా వాకర్సు సంఘ గౌరవాధ్యక్షులు తుంగా నారాయణరెడ్డి సభా పోషకులుగా వ్యవహరించారు.



వర్ధమాన సమాజం అధ్యక్షులు వంటేరు వెంకట కృష్ణారెడ్డి, సంయుక్త కార్యదర్శి బిరుదవోలు రామిరెడ్డి, పొన్నాల రామసుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో చలంచర్ల భాస్కరరెడ్డి, వల్లకవి వెంకట సుబ్బారావు, పలువురు కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### రగులుతున్న డోక్లామ్..

చైనాతో డోక్లామ్ వివాదం రగులుతున్న నేపథ్యంలో నేపాల్ ప్రధాని షేర్ బహదుర్ దేవుబా భారత పర్యటనకు రావడం, ఒప్పందాలు కుదుర్చుకోవడం హర్షణీయమైన పరిణామం. ఊహించిన రీతిలోనే దేవుబాకు ఘనస్వాగతం లభించింది. ప్రధాని నరేంద్ర మోదీ, దేవుబా మధ్య సమగ్ర చర్చలు సాగడంతో పాటు రెండు దేశాల మధ్య ఎనిమిది ఒప్పందాలపై సంతకా లు జరిగాయి. సందర్భానుసారం ప్రాంతీయ సంబంధాలు, వ్యూహాత్మక అంశాలు చర్చకు వచ్చాయి. దేవుబా ఉన్నతస్థాయి వ్యాపార బృందంతో తరలివచ్చారు కనుక వాణిజ్యం ప్రధానాంశమైంది. సరిహద్దు మీదుగా సాగే రెండు విద్యుత్ లైన్స్‌ను ఇరువురు ప్రధానులు ఉమ్మడి గా ప్రారంభించారు. నేపాల్ సర్వతోముఖాభివృద్ధికి భారత్ కట్టుబడి ఉంటుందని ప్రధాని మోదీ ఉమ్మడి పత్రికా సమావేశంలో హామీ ఇచ్చారు. నేపాల్ భారత వ్యతిరేక కార్యకలాపాలకు వేదిక కాబోదని నేపాల్ ప్రధాని దేవుబా హామీ ఇచ్చారు. నేపాల్ అభివృద్ధిలో భాగస్వామి కావడం భారత్ అదృష్టమనీ, ఇంధనం, జలవనరులు తదితర రంగాలలో ప్రాజెక్టుల కోసం రెండు దేశా లు ఉమ్మడి కృషి సాగిస్తున్నాయని ప్రధాని మోదీ వివరించారు. నేపాల్‌లో భారత్ చేపట్టే జలవిద్యుత్ కేంద్రానికి (అరుణ్ 3) భూమిని సమకూర్చినట్టు వెల్లడించిన దేవుబా, ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి రావాలని ప్రధాని మోదీని ఆహ్వానించారు. ఇటీవలి వరకు రెండు దేశాల మధ్య ఉద్రిక్త సంబంధాలే ఉన్నాయి. హటాత్తుగా ఈ ఇచ్చికోవడం, పుచ్చుకోవడం సాగడం వెనుక డోక్లామ్ వివాద నేపథ్యం ఉన్నది. నేపాల్‌తో సత్సంబంధాల విషయంలో భారత్ అప్రమత్తమైందని తెలుస్తూనే ఉన్నది. డోక్లామ్ వివాదం తలెత్తగానే భూటాన్ యథావిధిగా భారత్ అనుకూల వైఖరి తీసుకున్నది. కానీ నేపాల్ ఇందుకు భిన్నంగా తాము తటస్థంగా ఉంటామని ప్రకటించింది. నేపాల్ విదేశాం గ మంత్రి కృష్ణ బహదుర్ మహరా తమ తటస్థ వైఖరిని పదిహేను రోజుల కిందట స్పష్టం చేశారు. (భారత్- చైనా) సరిహద్దు వివాదంలో నేపాల్‌ను ఈ వైపు లేదా ఆ వైపు లాగడం జరుగదు. భారత్, చైనా శాంతియుతంగా దౌత్య మార్గాల ద్వారా వివాదాన్ని పరిష్కరించుకోవాలని నేపాల్ కోరుకుంటున్నది అని ఆయన వివరించారు. డోక్లామ్ వివాదం తలెత్తిన తరువాత ఢిల్లీలోని చైనా రాయబారి స్వయంగా నేపాల్ రాయబార కార్యాలయానికి వెళ్ళి మంతనాలు జరిపారు. నేపాల్ తటస్థ దేశం శాంతియుత పరిష్కారాన్ని కోరుతున్నది అంటూ ఢిల్లీలోని నేపాల్ రాయబారి దీప్ కుమార్ భారత్ అనుకూల వైఖరి తీసుకోవడం లేదని స్పష్టంగానే చెప్పారు. డోక్లామ్ గొడవ సాగుతుండగానే చైనా ఉప ప్రధాని వాంగ్ యాంగ్ పాకిస్థాన్‌లో స్వాతం త్ర్య వేడుకలకు హాజరై అక్కడి నుంచి నేపాల్ సందర్శించారు. ఈ సందర్భంగా నేపాల్‌తో ఇంధనంతో పాటు అనేక రంగాలలో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. వచ్చే అక్టోబరులో చైనా అధ్యక్షుడు జి జినపింగ్ నేపాల్ పర్యటిస్తున్నారు. నేపాల్‌ను తటస్థం గా మార్చడంలో చైనా విజయవంతమైందనేది స్పష్టం. డోక్లామ్ ప్రాంతంలో భారత్‌పై ఎదురు సవాళ్లు విసురుతున్న చైనా తాము కశ్మీర్‌లో, కాలాపానీలో ప్రవేశిస్తే ఎట్లా ఉంటుందని హెచ్చరించిం ది. డోక్లామ్ చైనా, భారత్, భూటాన్ దేశాల కూడలిలో ఉన్నది. ఇదే విధంగా కశ్మీర్ భారత్, చైనా, పాకిస్థాన్ సరిహద్దులో ఉన్న ప్రాంతం. కాలాపానీ భారత్, చైనా, నేపాల్ కూడలి. చైనా బెదిరింపుల నేపథ్యంలో భారత్‌కు నేపాల్‌తో ఉద్రిక్తతలను సడలించుకోవలసిన తక్షణ అవసరం ఏర్పడ్డది. ఈ నేపథ్యంలోనే దేవుబా భారత్ పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడ్డది. నేపాల్‌లో ఎవరు అధికారం చేపట్టినా తమ మొదటి పర్యటనగా భారత్‌ను సందర్శిస్తారు. దేవుబా కూడా మొదటి విదేశీ పర్యటనగా ఢిల్లీలో అడుగు పెట్టారు. కానీ జూన్‌లో అధికారం చేపట్టిన దేవుబా ఢిల్లీ రావడానికి ముందే, నేపాల్‌తో ద్వైపాక్షిక సంబంధాలను పటిష్టం చేసుకోవడంలో చైనా వేగంగా పావులు కదిపింది. భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తత చైనాకు అనుకూలంగా కలిసివచ్చింది. నేపాల్‌లో మధేసి ఆందోళన మూలంగా 2015 సెప్టెంబరు నుంచి 2016 ఫిబ్ర వరి వరకు ఆ దేశానికి భారత్ నుంచి రవాణా సదుపాయాలు నిలిచిపోయాయి. మందులు, వంటగ్యాస్ మొదలుకొని అనేక వస్తువులకు కొరత ఏర్పడటంతో భారత్ వ్యతిరేకత ప్రబలింది. పథకం ప్రకారం భారత్ తమపై ఒత్తిడి తెస్తున్నదనే అభిప్రాయం నేపాలీలకు ఏర్పడ్డది. దీనిని చైనా అనుకూలంగా మలుచుకున్నది. పెద్ద ఎత్తున నిత్యావసర వస్తువులు సరఫరా చేసింది. రవాణా కోసం దాదాపు ముప్ఫై మార్గాలను తెరిచింది. గత ఏడాది నేపాల్‌కు రుణ సహాయం అందించిన దేశాలలో చైనా భారత్‌ను అధిగమించింది. వన్ బెల్ట్ వన్ రోడ్ సమావేశాన్ని భార త్ బహిష్కరిస్తే, నేపాల్ మాత్రం హాజరైంది. చైనా ఒక్క నేపాల్‌తోనే కాదు, భారత్ పొరుగు దేశాలన్నిటితోనూ సాన్నిహిత్యం పెంచుకుంటూ తన ప్రాబల్యాన్ని విస్తరించుకుంటున్నది.

## సిరీస్‌పై కన్నేసిన టీమిండియా




పల్లెకెలె: తొలి రెండు వన్డేల్లో విజయాలతో జోరు మీదున్న విరాట్ కోహ్లి నేతృత్వంలోని టీమిండియా సిరీస్ పై కన్నేసింది. హ్యాట్రిక్ విజయాలు సాధించి ఇంకా రెండు వన్డేలు మిగిలి ఉండగానే సిరీస్ ను కైవసం చేసుకోవాలని భావిస్తోంది. ఐదు వన్డేల సిరీస్ లో భాగంగా మొదటి వన్డేలో ఘన విజయం సాధించిన భారత్.. రెండో వన్డేలో పోరాడి గెలిచింది. దాంతో సిరీస్ లో 2-0 ఆధిక్యంలో నిలిచింది. ఈ క్రమంలోనే ఆదివారం పల్లెకెలె వేదికగా జరుగుతున్న మూడో వన్డేలోనూ విజయం సాధించి సిరీస్ ను కైవసం చేసుకునేందుకు భారత్ కసరత్తు చేస్తోంది. ఇక్కడే జరిగిన రెండో వన్డేలో ఓటమి అంచుల వరకూ వెళ్లి గట్టెక్కిన విరాట్ సేన.. ఈసారి ఎటువంటి ఉదాసీనతకు తావివ్వకూడదనే యోచనలో ఉంది. రేపు మధ్యాహ్నం గం.2.30 ని.లకు ఇరు జట్ల మధ్య మూడో వన్డే జరుగనుంది.

ఒకవైపు సిరీస్ కోసం భారత్ తపిస్తుంటే, మరొకవైపు లంకేయులి పరువు దక్కించుకోవాలని చూస్తున్నారు. ఇరు జట్ల మధ్య జరుగుతున్న ఓవరాల్ ద్వైపాక్షిక సిరీస్ లో ఇప్పటివరకూ శ్రీలంక బోణి కొట్టలేదు. దాంతో కనీసం ఒక్క మ్యాచ్ ను గెలిచి గౌరవం కాపాడుకోవాలనే యోచనలో లంక ఉంది. కాగా, శ్రీలంక రెండు వన్డేల్లో విజయం సాధిస్తే నేరుగా ప్రపంచకప్‌కు అర్హత సాధిస్తుంది. ఈ నేపథ్యంలో భారత్ ను నిలువరించేందుకు లంక జట్టు శాయశక్తులా ఒడ్డుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

**ఇది మూడోది మాత్రమే..**

ఈ స్టేడియంలో భారత్-శ్రీలంక జట్ల మధ్య పెద్దగా వన్డేలు జరగలేదు. మొన్న జరిగిన రెండో వన్డే ఒకటైతే, అంతకుముందు ఒక వన్డే మ్యాచ్ మాత్రమే ఇక్కడ భారత్ ఆడింది. 2012లో పల్లెకెలెలో శ్రీలంకతో ఆడిన తన మొదటి వన్డే మ్యాచ్ లో భారత్ 20 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆ తరువాత గత గురువారం జరిగిన మ్యాచ్ లో భారత్ మూడు వికెట్లతో గెలుపొందింది. రేపటి మ్యాచ్ లో భారత్ గెలిస్తే ఇక్కడ హ్యాట్రిక్ విజయాల్ని సాధించడమే కాకుండా, సిరీస్ ను కూడా దక్కుతుంది.

## సుప్రీంకోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్



ఇస్లామాబాద్: పనామా ఆరోపణలు, ఆపై సుప్రీంకోర్టు తీర్పుననుసరించి పాకిస్థాన్ ప్రధాని గద్దె నుంచి నవాజ్ షరీఫ్ ప్రస్తుతం ప్రజా మద్దతును కూడగట్టే పనిలో ఉన్నారు. దేశవ్యాప్తంగా ర్యాలీలు, సభలు నిర్వహిస్తూ తనపై వచ్చినవన్నీ ఆరోపణలేనని చెప్పుకొస్తున్నారు . ఇక ఆయన కుటుంబ సభ్యులు సుప్రీంకోర్టు అనర్హత వేటు తీర్పును పునఃసమీక్షించాలని కోరుతూ ఓ పిటిషన్ దాఖలు చేశారు.

షరీఫ్ తరపున ఆయన కూతురు మర్యమ్ నవాజ్, తనయులు హుస్సేన్ నవాజ్ మరియు హస్సన్ నవాజ్, అల్లుడు కెప్టెన్ సఫ్దార్‌లు పిటిషనర్లుగా పేర్కొంటూ న్యాయవాది సల్మాన్ అక్రమ్ రాజా రివ్యూ పిటిషన్‌ను ఫైల్ చేశారు. అక్రమ ఆరోపణలపై విచారణ అంశం అసలు కోర్టు పరిధిలోకే రాదంటూ వాళ్లు పిటిషన్‌లో పేర్కొన్నారు.

దుబాయ్ కంపెనీలకు చెందిన ఆదాయాన్ని 2013 ఎన్నికల సమయంలోని నామినేషన్ పేపర్లలో షరీఫ్ పేర్కొనలేదంటూ పనామా పేపర్ల లీకేజీతో వెలుగులోకి రాగా, ఆ ఆరోపణలపై విచారణ చేపట్టిన ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఆయన దోషిగా ప్రకటించి ప్రధాని పదవికి రాజీనామా చేయాలని ఆదేశించిన విషయం తెలిసిందే.

పాక్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 62(1)(ఖీ) ప్రకారం ఆయనపై అనర్హత వేటు వేస్తూ జూలై 28న సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేయగా, ఆయన కుటుంబ సభ్యులు ఇప్పుడు రివ్యూ పిటిషన్ దాఖలు చేశారు.

## బంగారం దిగుమతులు బ్యాన్




న్యూఢిల్లీ : దక్షిణ కొరియా నుంచి విపరీతంగా బంగారం, వెండి దిగుమతులు పెరుగుతుండటంతో, వీటిపై ప్రభుత్వం నిషేధం విధించింది. ఈ ఉత్పత్తులను నియంత్రిత కేటగిరీలోకి చేర్చింది. దీంతో బంగారం, వెండిని దిగుమతి చేసుకోవాలంటే దిగుమతిదారులు ముందస్తుగా ప్రభుత్వం వద్ద నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. జూలై 1 నుంచి ఆగస్టు 21 వరకు మధ్య కాలంలో దక్షిణ కొరియా నుంచి 1 బిలియన్ డాలర్ల విలువ కలిగిన బంగారం దిగుమతులు చేసుకున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కాయిన్లు, ఆభరణాల రూపంలో అన్ని రకాల బంగారం, వెండి ఉత్పత్తులపై ఈ పరిమితి విధిస్తున్నట్టు ప్రభుత్వం పేర్కొంది.

బేసిక్ కస్టమ్ డ్యూటీ లేకుండా దక్షిణ కొరియాకు, భారత్‌కు మధ్య ఉచిత వాణిజ్య ట్రేడ్ జరుగుతోంది. ఉచిత వాణిజ్య ఒప్పందం లేని దేశాల నుంచి దిగుమతి చేసుకునే బంగారం ఉత్పత్తులపై 10 శాతం కస్టమ్ డ్యూటీ ఉంది. చైనా తర్వాత ప్రపంచంలో అతిపెద్ద బంగారం వినియోగదారునిగా భారత్ ఉంది. ప్రస్తుతం 400 ప్లస్ ఉత్పత్తులు నియంత్రిత దిగుమతుల జాబితాలో ఉన్నాయి. వాటిలో జంతువులు, కొన్ని విత్తనాలు, యూరేనియం, పేలుడు పదార్థాలున్నాయి. డబ్ల్యూటీఓ నిబంధనలకు అనుగుణంగానే ఈ నిషేధం ఉందని, ఎఫ్‌టీఏ నిబంధనలను ఇది ఉల్లంఘించడం లేదని అధికారులు పేర్కొన్నారు. జూలైలో బంగారం దిగుమతులు 95 శాతం పెరిగాయి.

## కశ్మీర్‌లో ఉగ్రదాడి

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో తెల్లవారుజామున ఉగ్రవాదులు రెచ్చిపోయారు. పుల్వామాలో పోలీసు లైన్ల వద్ద కాపలాగా ఉన్న భద్రతా సిబ్బందిపై మెరుపు దాడికి దిగారు. ఈ ఘటనలో ఆరుగురు భద్రతా సిబ్బందికి గాయాలయ్యాయి. వీరిలో ఇద్దరు సీఆర్పీఎఫ్ జవాన్లు, మరో ఇద్దరు పోలీసులు ఉన్నారు.

ఆసుపత్రిలో ఓ జవాన్ అమరుడయ్యారు. ఈ ఘటన అనంతరం ఉగ్రవాదుల కోసం ఆ ప్రాంతంలో భద్రతాసిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు.

## సమకవియం

### 'గుంటూరు గుంటడు'

ఒర్ర, ఒర్ర గున్నడు
చీమ మిరపకాయ లా గున్నడు
వళ్ల విరుస్తున్నడు
గుంటూరు గుంటడు
ఏ గోతిలో పడ్డడో!
చదువు కొమ్మని కాలేజికి పంపిస్తే;
చదువు పిచ్చ లేకుండా!
పిట్టలను వలవేస్తుంటడు.
విజల్ వేస్తుంటడు
కన్ను కొట్టి, కొంటి చేష్టలు చేస్తుంటాడు ...॥ఒర్ర॥
గుంట కన్పిస్తే గుద్దుకొని వెల్తడు
ఎనెన్ని ట్రిక్కులు ప్లే చేస్తూ;
ఒళ్లు తగలాలని చూస్తడు
అమ్మవారి గుడియైనా!
దేవుడి గుడియైనా! లెక్కచెయ్యిడు
అదే ధ్యాసలో ఉంటడు
పెద్దలు ప్రక్కనున్నా!
భయభక్తులుండవు ...॥ఒర్ర॥
అలాంటోడికి;
పెళ్లైన మరుచటి రోజే; అధిక
ఆషాడం తగులుకుంటే ఉంటది... ఉంటది
అలాంటోడికి;
అత్తోరికి చెప్పకుండా కన్నోరింటికి
కన్నోరికి చెప్పకుండా అత్తోరింటికి
తిరుగులు మరుగులు చేసే పిచ్చ పెళ్లం
తగులుకుంటే ఉంటది... ఉంటది
అలాంటోడికి;
పెళ్లమని చెయ్యివేస్తే;
లింగి పట్టి లాగి లంగడి చేస్తే ఉంటది... ఉంటది
గృహ హింస చేస్తున్నడని
జైల్‌లో పెడ్తె ఉంటది... ఉంటది ...॥ఒర్ర॥

...కవితా రచన
యల్.సిద్ధూ
సెల్ నెం: 7702977293

## పంచాంగం


మాసం : భాద్రపద; తిథి: షష్ఠి రా.11.07; స్వాతి రా.7.21; రా.వ.1.25ల 3.09 | ఆదివారం 27-08-2017

**మేషం** : ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదని గమనించండి. యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు. గతంలో మిమ్ములను విమర్శించిన వారే మీ సహాయం అర్థిస్తారు. **వృషభం** : వృత్తి పరమైన ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. దంపతుల మధ్య సఖ్యతాలోపం, కలహాలు చోటు చేసు కుంటాయి. కొన్ని విషయాల్లో మీరెంత తెలివిగా వ్యవహ రించినా ఫలితాలు భిన్నంగానే ఉంటాయి. **మిథునం** : తలపెట్టిన పనులు వేగ వంతమవుతాయి. విదేశీ యత్నాలు వాయిదాపడతాయి. బ్యాంక్ వ్యవహా రాలలో మెళకవ వహించండి. **కర్కాటకం** : ఉద్యోగస్తులకు పెండింగ్ పనులపై దృష్టి సారిస్తారు. ఆలయా లను సందర్శిస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనా నిరుత్సాహపరుస్తాయి. ఏ విషయంలోను హామీ ఇవ్వకుండా లౌక్యంగా దాట వేయండి. **సింహం** : ప్రయాణ లాభం, ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. శుభకార్యాలపై దృష్టి పెడతారు. మీ ఆలోచనలు ఫలిస్తాయి. రుణాలు చేస్తారు. పెండింగ్ వ్యవహారాలు పూర్తి చేస్తారు. **కన్య** : విందు, వినోదాలు, దూర ప్రయాణాలు చేస్తారు. కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లు విజయం సాధిస్తారు. మీ శ్రీమతి సహాయం లేనిదే మీ సమస్యలు పరిష్కారం కావని గ్రహించండి. ఇతరుల మెప్పుకోసం శ్రమాధిక్యత, ఒత్తిడి ఎదుర్కొనవలసివస్తుంది. **తుల** : రవాణా రంగాలలోని వారికి చికాకులు తప్పవు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. పెట్టుబడుల విషయంలో పునరాలోచన చాలా అవసరం. **వృశ్చికం** :వ్యాపారాల్లో నిలదొక్కు కోవటానికి మరింతగా శ్రమించ వలసి ఉంటుంది. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. ప్లీడర్లకు, ప్లీడరు గుమస్తాలకు, వైద్యులకు అనుకూలత. **ధనుస్సు** : విద్యార్థులకు మిత్రబృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది మెళకువ వహించండి. బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మీ కృషికి తగిన ప్రతిఫలం ఉంటుంది. **మకరం** : నిర్మాణ పనులలో జాప్యం, అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదాపడుట వల్ల ఆందోళనకు గురవుతారు. **కుంభం** : వృత్తి వ్యాపారాలు అనుకూలించిననూ కోపం అధికం వలన అందరితోను విరోధాలు కలుగును. అయినవారితో ఉల్లా సంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. **మీనం** : విందు వినోద కార్య క్రమాల్లో పాల్గొంటారు. స్త్రీలు ఇతరులతో మితంగా సంభాషించటం క్షేమదాయకం.

## శేషశయనా... అనంత పద్మనాభ

సంకీర్తన





శ్రీ మహావిష్ణువు 108 దివ్యదేశాల్లో అత్యంత ముఖ్యమైన క్షేత్రం తిరువనంతపురంలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయం. పాలకడలిలో శేషపాన్పుపై పవళించిన ఆ చిద్విలాసమూర్తి మహారూపాన్ని ఇక్కడ వీక్షించవచ్చు. పద్మాన్ని నాభి యందు కలిగిన వాడు కాబట్టే ఆ పురుషోత్తముడిని పద్మనాభుడిగా పిలుస్తాం. శ్రీఅనంత పద్మనాభస్వామి ఆలయంలో వెలువడిన సంపద యావత్ ప్రపంచదృష్టిని ఆకర్షించింది. లక్షల కోట్లు విలువచేసే సంపదతో స్వామివారు ప్రపంచంలోనే అత్యంత ఐశ్వర్యమూర్తిగా అవతరించారు. అనంతమంటే అంతు లేనిదని అర్థం. అంత సంపదను వందల సంవత్స రాలుగా ఆలయంలో నిక్షిప్తం చేసుకున్న ఆ స్వామి నిజంగా అనంతుడే. లోకంలో సంభవించే విపత్తులను అడ్డుకునేందుకు ఆ పరంధాముడు పలు అవతారాలు ఎత్తి శిష్టరక్షణ, దుష్టశిక్షణ చేశాడు. ఆర్తితో పిలిస్తే భక్తులను ఆదుకుంటారు. అనంతమైన ఆ పరమాత్ముడు స్వయంగా వెలసిన క్షేత్రమే శ్రీఅనంత పద్మనాభక్షేత్రం.

**స్వామిని పూజించిన బలరాముడు**

ఈ ఆలయ ప్రస్తావన పలు పురాణాల్లో, ఇతిహాసాల్లో వుంది. బలరాముడు ఆలయాన్ని సందర్శించి పూజలు చేసినట్టు శ్రీమద్ భాగవతం తెలుపుతోంది. స్వామివారి మహత్యాన్ని పేర్కొంటూ 12 మంది ఆళ్వా రుల్లో ఒకరైన నమ్మాళ్వారు అనేక రచనలు చేశారు. కలియుగం ప్రారంభమైన రోజున ఈ ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్టు తెలుస్తోంది. అయితే ఈ ఆలయ చరిత్రపై కచ్చితమైన సమాచారం లేదు. వేల సంవత్స రాల నుంచి ఆలయం నిత్యపూజలు అందు కున్నట్టు ఆలయానికి చెందిన రికార్డులు వెల్లడిస్తున్నాయి.

**అనంతశయన మహత్య**

అనంతపద్మనాభుడు ఎలా ప్రత్యక్షమయ్యాడు అన్న దానిపై అనంతశయన మహత్య గ్రంథం వివరాలను తెలుపుతోంది. కొన్ని వేల సంవత్సరాల క్రితం దివాకరముని అనే విషు? భక్తుడు వుండేవాడు. నిత్యం విష్ణునామ సంకీర్తనతో ఆయన నిమగ్నమయి వుండేవాడు. ఒకరోజు భగవానుడు ఆయనకు బాలుని రూపంలో ప్రత్యక్షమయ్యాడు. ముద్దులొలికే ఆ పిల్లవాడిని చూసిన దివాకరుడు తన నివాసంలో వుండాలని కోరాడు. అయితే ఆ పిల్లవాడు సాక్షాత్తు పరమాత్ముడే అన్న అంశాన్ని ముని గుర్తించలేకపోయారు. దీనిపై స్పందించిన చిన్నారి తాను చేసే పనులకు ఎలాంటి అడ్డుచెప్పకూడదని ఒకవేళ చెబితే వెళ్లిపోతానని నిబంధన పెడుతాడు. కొన్నిరోజులకు పిల్లవాడు చేసే అల్లరి ఎక్కువయింది. ఒకనాడు ముని తపోదీక్షలో వుండగా సాలగ్రామాలను తీసుకువచ్చిన స్వామి అతని నోటిలో వేస్తాడు. దీంతో మునికి తపోభంగమైంది. పిల్లవాడిపై పట్టరాని కోపం ప్రదర్శిస్తాడు. పిల్లవాడు వెంటనే అద ృశ్యమవుతూ తనను తిరిగి చూడాలంటే అనంతన్‌కాడు దగ్గరకు రమ్మని చెబుతాడు. సాక్షాత్తు శ్రీమన్నారాయణుడే తన నివాసంలో బాలుడిగా వున్న అంశాన్ని దివాకరముని గుర్తిస్తాడు. వెంటనే స్వామిని అన్వేషిస్తూ సముద్రతీరప్రాంతానికి చేరుకుంటాడు. అక్కడ వున్న భారీ వ ృక్షం నేలపై పడి శ్రీమహావిషు?వుగా రూపాంతరం చెందింది. స్వామివారు భారీ రూపంగా దర్శనమిచ్చారు. అనంతుని దర్శనంతో అమితానందం చెందిన దివాకరముని అంతటి పెద్ద రూపాన్ని వీక్షించలేనని ప్రార్థించడంతో యోగదండం కంటే మూడింతలు పెద్దగా మారిపోయారు. స్వామిని కనులారా వీక్షించిన ముని స్వామికి ఒక టెంకాయలో మామిడికాయను వుంచి ప్రసాదంగా ఇస్తారు. ఇప్పటికీ ఈ పూజా విధానం ఆలయంలో కొనసాగుతుండటం విశేషం. ఈ క్షేత్రానికి సంబంధించి మరో కథ కూడా ప్రాచుర్యంలో వుంది. నంబూద్రి సన్యాసి వివమంగళ స్వామియార్ అనే విష్ణు భక్తుడికి కూడా అనంతుడు ఇలానే దర్శనమిచ్చినట్టు తెలుస్తోంది.

**మూలవిరాట్టును మూడు ద్వారాల్లో నుంచి దర్శించాలి**

స్వామివారి మూలవిరాట్టును ఒక ద్వారం నుంచి మనం వీక్షించలేం. పెద్ద విగ్రహం కావడంతో తలను, చేతిని, పాదాలను వేర్వేరు ద్వారాల నుంచి వీక్షించాలి. రాజా మార్తాండవర్మ పాలనా సమయంలో వేల సాలగ్రామాలతో స్వామివారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఆ రోజుల్లో 4వేల శిల్పకారులు, 6వేలమంది కార్మికులు, నూరు ఏనుగులు ఆరు నెలల పాటు శ్రమించి ఆలయంలోని పలు కళాకృతులను ఏర్పాటుచేసినట్టు తెలుస్తోంది.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# సిద్ధార్థలో ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

## ప్రాంగణ ఎంపికల్లో 70 మందికి ఉద్యోగాలు



నారాయణవనం : పుత్తూరు సిద్ధార్థ ఇంజినీరింగ్ విద్యాసంస్థల్లో ఫ్రెషర్స్‌డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలల ఛైర్మన్ అశోకరాజు మాట్లాడుతూ చదువు, సంపాదన(జీతం), ఐఓటీ ల్యాబ్‌ల ఏర్పాటు సిద్ధార్థ చరిత్రలో ఓ అపురూపమైన ఘట్టమని తెలిపారు. మూడునెలల క్రితం కళాశాలలో జరిగిన జుబిలేషన్ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులమీదుగా అమెరికాకు చెందిన రెండు ప్రముఖ కంపెనీలు కళాశాలలో నెలకొల్పబడి ఎంఓయూ కుదుర్చుకున్న డీయన్‌డీ గ్లోబల్ టెక్ సొల్యూషన్ సంస్థ సీఈవో నాగభూషణగీదర, హైకోర్ సాఫ్ట్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సీఈవో పద్మనాభనాయుడు బృందంతో కళాశాలలో రెండు రోజులపాటు ప్రాంగణ ఎంపికలు నిర్వహించి 70 మందిని ఎంపిక చేశారు. వారికి ఫ్రెషర్స్‌డే సందర్భంగా ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. సీఈవో నాగభూషణం మాట్లాడుతూ సిద్ధార్థ విద్యార్థులు అధునాతన సాంకేతిక విజ్ఞానంతో ఎదుగుతున్నందున కళాశాలలో 70 మందిని ఎంపిక చేశామని.. త్వరలో పది పరిశ్రమల్లో 700 మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. అమెరికాకు చెందిన అక్రిడిటేషన్ బృందం కళాశాలలో పర్యటించి యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా అక్రిడిటేషన్ ఇవ్వడానికి తగిన చర్యలు తీసుకుంటోందన్నారు. దీంతో ఆన్‌లైన్ కోర్సులు ఎలా నిర్వహించాలి, అంతర్జాతీయ సాంకేతిక ప్రమాణాలు ఎలా పాటించాలి, విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి పాఠ్యాంశం, కోర్సు స్ట్రక్చర్, అధ్యాపకుల పర్సనాలిటీ కెరీర్ డెవలప్‌మెంట్ వంటి విషయాలను పరిశీలన చేసి అక్రిడిటేషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు.

క్వాలిటీ అస్యూరెన్స్ వర్చుసా కంపెనీ సిద్ధార్థ కళాశాలల్లో ప్రయోగశాలలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సంస్థ సీనియర్ డైరెక్టర్ సురేష్‌శ్రీనివాసన్ చెప్పారు. భవిష్యత్తులో ప్రపంచ అభివృద్ధి సాఫ్ట్‌వేర్‌తోనే ముడిపడి ఉందని.. ఇందుకోసం ప్రతి విద్యార్థి బిగ్‌డేటా, ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి వాటిపై అవగాహన కలిగి విజ్ఞానాన్ని పెంపొందించుకుంటే తమ సంస్థలో సిద్ధార్థ విద్యార్థులకు ఉద్యోగాలు ఇస్తామని తెలిపారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# స్టాండప్ ఇండియా రుణాలతో ఉపాధి

చిత్తూరు : ప్రధాని నరేంద్ర మోది మానసపుత్రిక అయిన స్టాండప్ ఇండియా పథకం ద్వారా కేంద్రం ప్రభుత్వం మంజూరు చేస్తున్న రాయితీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఏ పీడీ రవిప్రకాశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం జిల్లా సచివాలయంలోని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో ఈ పథకం కింద రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీలతో పాటు మహిళలకు రూ.10 లక్షలు నుంచి రూ.కోటి వరకూ రుణాలు మంజూరు చేస్తారు. ఎస్సీ, ఎస్టీలకు 45 శాతం, ఇతరులకు 25 శాతం రాయితీ వర్తిస్తుంది. పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహకంగా ఎలాంటి జామీను లేకుండా బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేస్తారు. ఒక్కో బ్యాంకు ఇద్దరికి రుణాలిచ్చేలా ప్రణాళిక రూపొందించాం. జిల్లాలో మొత్తం 1200 యూనిట్లు మంజూరు చేస్తామని వివరించారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలంటే ఎలాంటి అర్హతలుండాలి, ఎలాంటి పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్న అంశాలపై అవగాహన కల్పించారు. పరిశ్రమల శాఖ అధికారులు, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

# రూ.1.75 కోట్లతో అభివృద్ధి పనులు



దుగ్గిరాల : మండలానికి ఇసుక సీనరేజి నిధులు రూ.2.38 కోట్లు వచ్చాయని వీటిలో రూ.1.75 కోట్లతో పనులు చేయడానికి అవకాశం ఉందని ఎంపీపీ చల్లపల్లి భారతీదేవి, జడ్పీటీసీ సభ్యురాలు జయలక్ష్మి తెలిపారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో భారతీదేవి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. మొత్తం విడుదలైన నగదులో ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్‌కు కొంత చెల్లించాల్సి ఉంటుందని, కొంత కార్యాలయ నిర్వహణకు ఖర్చు అవుతాయని వివరించారు.

ప్రతి ఎంపీటీసీ సభ్యునికి రోడ్డు కోసం రూ. 5 లక్షలు, అంగన్‌వాడీ కేంద్రం కూడా నిర్మిస్తాంటే రూ. 7 లక్షలు చొప్పున కేటాయిస్తున్నామని, ఏ రోడ్డు వేయాలో చెప్పాలని ఎంపీటీసీ సభ్యులకు సూచించారు. ఐకేపీ ఏపీవో సమాధానం మాట్లాడుతున్న సమయంలో స్త్రీ నిధి నుంచి డ్వాక్రా మహిళలు రుణంగా తీసుకున్న సొమ్మును బ్యాంకుల్లో తిరిగి చెల్లించేసినా డబ్బు కట్టాలంటూ బ్యాంకుల నుంచి నోటీసులు వస్తున్నాయని చిలువూరు ఎంపీటీసీ సభ్యురాలు కొమరాబత్తిన నాగేంద్రం సమావేశం దృష్టికి తెచ్చారు. ఇలా రావడంతో యానిమేటర్లు సరిగా రికార్డులో నమోదు చేయక పోవడమేనన్నారు. యానిమేటర్ల విధుల నిర్వహ ణపై జడ్పీటీసీ సభ్యురాలు జయలక్ష్మి కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు.

డ్వాక్రా సంఘాలతో, యానిమేటర్లతో సమావేశం నిర్వహించాలని ఎంపీడీవో వీరాంజనేయులు సూచించారు. ఏవో అక్తర్‌హుస్సేన్, ఎంఈవో కె.శ్రీనివాసరావు, సీడీపీ వో సుజాత, గృహ నిర్మాణ శాఖ ఏవో బాషా, తహసీల్దార్ మల్లి స్వర్ణలతమ్మ, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ కేసులో తొమ్మిది మంది అరెస్టు

కాకినాడ : కాకినాడ నగరంలో క్రికెట్ బుకీల కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వారిలో అడబాల బాబ్జి, పెద్దిరెడ్డి విజయ్ దుర్గా కుమార్, అడబాల లక్ష్మీపతి, గేలం రామకృష్ణ, అడబాల దుర్గారావు, అనిశెట్టి నాగబాబు, వాసంశెట్టి చిట్టియ్య, బచ్చు వెంకట కృష్ణ స్వామి, గంపల శివగణేష్‌లు ఉన్నారని ఎస్పీ చెప్పారు. బెట్టింగ్ నిర్వహణకు ఈ ముఠా సభ్యులు అధునాతన సాఫ్ట్‌వేర్‌ను వినియోగిస్తున్నారు. సుఘా పేరుతో ఉన్న ఈ సాఫ్ట్‌వేర్ అనుసంధానంతోనే వీరి బెట్టింగ్ దందా నిరాటంకంగా సాగుతోంది. బెట్టింగ్ ప్రక్రియలో బుకీలు అమాయక యువతను లక్ష్యంగా చేసుకొని డబ్బు గుంజుకుంటున్నట్లు గుర్తించామన్నారు. బుకీలు బెట్టింగ్‌ను నిర్వహించే క్రమంలో లైన్ మానిటరింగ్ బాక్స్ కంట్రోల్ అనే వ్యవస్థను వినియోగిస్తారు. ఒకే సమయంలో అధిక సంఖ్యలో బెట్టింగ్‌కు పాల్పడే వారిని అనుసంధానం చేయడం ఈ వ్యవస్థ ప్రత్యేకత.

# రుణమేళాకు స్పందన

మంగళగిరి: స్వయం ఉపాధి కోసం వివిధ కార్పొరేషన్ల రుణాలకు మండలపరిషత్తు కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన రుణమేళాకు 494 మంది అభ్యర్థులు హాజరయ్యారని ఎంపీడీఓ పద్మావతి తెలిపారు. ఎస్సీలు 141 మంది, ఎస్టీలు 30 మంది, బీసీలు 211, మైనార్టీలు, 36, కాపులు 76 మంది హాజరయ్యారని వివరించారు. మంగళగిరి, కాజ, ఆత్మకూరు, పెదవడ్లపూడి, నూతక్కి, చినకాకాని గ్రామాలలోని వివిధ జాతీయ బ్యాంకుల మేనేజర్లు అభ్యర్థులకు మౌఖిక పరీక్షలు నిర్వహించారు. పెద్దసంఖ్యలో తరలి వచ్చిన అభ్యర్థులతో మండలపరిషత్తు కార్యాలయం కిటకిటలాడింది. సాయంత్రం 5 గంటల వరకు మౌఖిక పరీక్షలు జరిగాయి. జడ్పీటీసీ జయసత్య, ఈఓఆర్డీ పి.రవికుమార్, మండలపరిషత్తు ఉపాధ్యక్షుడు ఎం.పకీరయ్య, ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మీనరసింహారావు, సర్పంచిలు వెంకయ్య, పి.వెంకటశివరావు, మణెమ్మ, తదితరులు హాజరయ్యారు.

# రైతులందరికీ న్యాయం చేస్తాం: ఆర్డీవో



పోర్టురోడ్డు : రైల్వేలైను నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతులకు తప్పకుండా ప్రభుత్వం న్యాయం చేస్తుందని బందరు ఆర్డీవో సాయిబాబు అన్నారు. మండల పరిధిలోని పోతేపల్లి, బొర్రపోతుపాలెం గ్రామాల్లో రైల్వే డబ్లింగ్ లైనుకు సంబంధించి భూముల స్వీకరణకు అంశంపై రైతులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం రైల్లే డబ్లింగ్ లైను నిర్మాణ కార్యక్రమానికి తలించిన నేపథ్యంలో ఆ పరిసర ప్రాంతంలో ఉన్న వారంతా తమ పట్టా భూములను ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉందని తెలిపారు. సన్న, చిన్నకారు రైతులు ఎక్కువ సంఖ్యలో ఆ ప్రాంతంలో నివసిస్తున్నందున వారి అభీష్టం మేరకే భూములను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. దాదాపు భూ యజమానులంతా ఈ విషయంతో సుముఖంగా ఉన్నారని అన్నారు. వారికి తెలియజేసిన ప్రకారం తప్పకుండా ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందే విధంగా తామంతా చొరవ చూపుతామని వివరించారు. అనంతరం రైతులు వెలిబుచ్చిన సందేహాలను ఆర్డీవో నివృత్తి చేశారు. కార్యక్రమంలో తహసీల్దారు నారదముని, సైట్ ఇంజనీర్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు .

# నగరంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్

అరవిందనగర్ : వర్షంతో తడిసి ముద్దైన కడప నగరంలో జిల్లా కలెక్టర్ బాబూరావు నాయుడు విస్తృతంగా పర్యటించారు. నగరంలో ఓ మోస్తారు నుంచి భారీ వర్షం కురిసింది. దీంతో నగరం యావత్తు వర్షం నీటితో నిండిపోయింది. కొన్ని ప్రాంతాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. ఆర్టీసీ ప్రాంతీయ మేనేజర్ కార్యాలయం, కోటిరెడ్డి కూడలి, వై.జంక్షన్, కృష్ణాకూడలి, టీటీడీ కళ్యాణమండపం, దేవుని కడప చెరువు తదితర ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటించారు. ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నిమజ్జనానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు

# భక్తుల ముసుగులో ఎర్రదొంగలు

## రట్టుచేసిన టాస్క్‌ఫోర్స్



తిరుపతి : తిరుమలకు వెళ్లే భక్తుల వేషంలో స్మగ్లర్ల దండు సరకుతో అడవిలోకి వెళ్లేందుకు ప్రయత్నించింది. అదే సమయంలో సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు నిఘాపెట్టి స్మగ్లర్లను అడ్డుకున్నారు. అధికారుల కథనం మేరకు తిరుపతి అర్బన్ మండలం శెట్టిపల్లె పంచాయతీ పరిధిలోని హరితకాలనీ సమీపంలో ఎల్‌ఐసీ శిక్షణ కేంద్రం వెనుక భాగం నుంచి 20 మంది స్మగ్లర్ల బృందం అడవిలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించింది. నిఘాపెట్టిన టాస్క్‌ఫోర్స్ అధికారులు స్మగ్లర్లను అడవిప్రవేశ మార్గంలోనే అడ్డుకున్నారు. స్మగ్లర్లు ఆయుధాలు, అన్నం పొట్లాలు, వంటపాత్రలు, వంట సరకులు సంఘటన స్థలంలోనే వదిలేసి పారిపోవడానికి ప్రయత్నించారు.

వీరిలో వేలూరు జిల్లా పెనుర్‌కు చెందిన సి.కుమార్‌ను అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి ఎంర్రచందనం దుంగలతోపాటు, నిత్యావసరాలను స్వాధీనం చేసుకున్నారు. ఏపీ టాస్క్‌ఫోర్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. దాడుల్లో డీఎస్పీ హరినాథ బాబు, సీఐ మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎత్తిపోతల నీటి విడుదలకు సర్వం సిద్ధం

పురుషోత్తపట్నం : గోదావరి జలాలను ఏలేరుకు విడుదల చేసేందుకు చేపట్టిన పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం మొదటి దశ పనులు పూర్తిచేశారు. పురుషోత్తపట్నంలోని పంపుహౌస్ నుంచి 10.1 కిలోమీటర్ల దూరంలోని గండికోట వద్ద ఉన్న డిశ్చార్జింగ్ పాయింట్ వరకు పైపులైను పనులు పూర్తయ్యాయి. రెండు మోటార్ల నుంచి గోదావరి జలాలను వదిలేందుకు పుష్కర-1 పథకం నుంచి తాత్కాలికంగా 10.4 మెగావాట్ల విద్యుత్తు సరఫరా తీసుకున్నారు. పనులు పూర్తి కావడంతో ట్రయల్ రన్ నిర్వహించేందుకు జలవనరులశాఖ అధికారులతో పాటు నిర్మాణ సంస్థ ఉద్యోగులంతా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అయితే మోటార్ల ద్వారా నీరు వదిలిన తర్వాత గండికోటలోని డిశ్చార్జింగ్ పాయింట్ వద్దకు చేరుకునే సరికి సుమారు 3 గంటల సమయం పడుతుందని పోలవరం ఎడమ ప్రధానకాలువ ఎస్‌ఈ ఎస్.సుగుణాకరరావు తెలిపారు. ఈ 10 కిలోమీటర్ల దూరంలోనూ పైపులైను వెంట జలవనరులశాఖ సిబ్బందితోపాటు నిర్మాణ సంస్థ ఉద్యోగులను ఉంచామన్నారు. ఎక్కడైనా గొట్టాల నుంచి నీరు బయటకు వస్తే వెంటనే సమాచారం అందించాల్సి ఉంటుందన్నారు. రెండు రోజుల నుంచి గొట్టాల ద్వారా నీటిని పంపించి చేసిన పరిశీలనలో ఎటువంటి సమస్యలు రాకపోవడం వల్ల ఒకో పంపు నుంచి 350 క్యూసెక్కుల నీటిని వదిలేందుకు ప్రయత్నాలు ప్రారంభించామన్నారు. ఒకే సారి కాకుండా అంచెలంచలుగా నీటిని వదలడం వల్ల సాంకేతిక సమస్యలు రావవన్నారు. అయితే మోటార్లను ప్రయోగాత్మకంగా పరిశీలించే సమయంలో విద్యుత్తు సమస్య



రావడంతో అర్ధరాత్రి దాటినా అక్కడ పనులు కొనసాగిస్తున్నారు. ఈఈ శ్రీనివాసరెడ్డి, డీఈ వెంకట్రావు, ఏఈ శ్రీలక్ష్మి, ఏపీడీసీఎల్ డీఈలు రాజబాబు, ఏడీఈ అచ్యుతాచారి, నిర్మాణ సంస్థ అసోసియేటెడ్ వైస్ ప్రెసిడెంట్ రంగరాజన్, సీజీఎం ఆర్.సీతారామయ్య, మురళీ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

## 49వ రోజుకు ఉక్కు దీక్షలు

కడప : పార్లమెంట్ సాక్షిగా భాజపా ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని ప్రైవేటు ఐటీఐ కళాశాలల అధ్యక్షులు రవిచంద్ర డిమాండ్ చేశారు. కడప కోటిరెడ్డి కూడలిలో నిర్వహిస్తున్న ఉక్కు దీక్షలు 49వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను ప్రారంభించిన రవిచంద్ర మాట్లాడుతూ.. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఎవరి వ్యక్తిగత అభిప్రాయం కాదని, ఈ ప్రాంత అభివృద్ధికి సంబంధించినదని చెప్పారు. నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు లేక వలసలు వెళుతున్నారని, మరి కొందరు ఖాళీగా ఉంటూ చెడు అలవాట్లకు బానిసలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమలోని అన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితని అన్నారు. రాయలసీమ ప్రాంతానికి కేంద్ర బిందువైన కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తే సీమ జిల్లాలోని అన్ని ప్రాంతాలు అత్యధికంగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఉక్కు పరిశ్రమకు అవసరమైన ఇనుము నిక్షేపాలు ఎక్కువుగా ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఎలాంటి అనుమానం లేకుండా పరిశ్రమ ఏర్పాటు చేయవచ్చునని అన్నారు. జిల్లాలోని ఐటీఐ కళాశాలల ద్వారా సంవత్సరానికి వేల మంది విద్యార్థులు బయటకు వస్తున్నారని, వారికి ఉపాధి లేక ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నారని తెలిపారు. పరిశ్రమలు రాక ఐటీఐ కళాశాలలు మూతపడుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో రాకపా నాయకులు పాల్గొన్నారు.

కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కడప కోటిరెడ్డి కూడలిలో నిర్వహిస్తున్న ఉక్కు దీక్షలలో రాకపా నాయకులు వినూత్న రీతిలో నిరసన చేశారు. దీక్షా శిబిరం వద్ద నిలిచిన వర్షం నీరులో చేపలు పడుతూ నిరసన వ్యక్తం చేశారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పరిశ్రమ ఏర్పాటు చేయకపోతే ఇతర ప్రాంతాలకు వెళ్లి చేపలు పట్టుకోవాల్సి వస్తుందని నినాదాలు చేశారు. కార్యక్రమంలో రాకపా రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి, బాలచెన్నయ్య, తస్లీమ్, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీల్లో పక్కాగా ఈ-నామ్


## జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న



చిత్తూరు : జిల్లాలోని మార్కెట్ కమిటీల్లో ఈ-నామ్ విధానాన్ని పక్కాగా అమలు చేయాలని, జాక్‌పాట్ వ్యవస్థ ఉండరాదని జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న చెప్పారు. జిల్లా సచివాలయంలో మార్కెటింగ్ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ-నామ్ అమలు చేస్తున్న ఐదు మార్కెట్లు మదనపల్లె, పుంగనూరు, పలమనేరు, కలికిరి, గుర్రంకొండల్లో పరిస్థితిపై కలెక్టర్ సమీక్షించారు. బిల్లులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ఎక్కడా రైతులకు నష్టం రాకూడదని, దళారుల ప్రమేయం ఉండరాదని స్పష్టం చేశారు. ఆయా మార్కెట్ పరిధిలోని రైతుల పూర్తి వివరాలు ఫోన్ నంబర్లు, బ్యాంకు ఖాతాలను సక్రమంగా నమోదు చేయాలన్నారు. ఆన్‌లైన్ మార్కెటింగ్‌పై కమిటీల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రస్తుతం టమోటా మార్కెట్‌లో అమలు చేస్తున్న ఈ-నామ్ ఆన్‌లైన్ విధానాన్ని జిల్లాలో మిగిలిన పంటలకు సంబంధించి పంటలకు ఉపయోగించడంపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. వేరుసెనగ పంటకు ఈ-నామ్ ద్వారా గిట్టుబాటు ధర కల్పించే అవకాశాలు ఉన్నాయోమో పరిశీంచాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో మార్కెటింగ్ శాఖ ఆర్జేడీ సుధాకర్, ఏడీ ఇందుమతి, మార్కెట్ కమిటీల కార్యదర్శులు పాల్గొన్నారు.

వివిధ కార్పొరేషన్ల ద్వారా అందిస్తున్న రాయితీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 26వ తేదీ నాటికి ముఖాముఖిలు పూర్తి చేయాలని కలెక్టర్ ప్రద్యుమ్న ఎంపీడీవోలను ఆదేశించారు. రాత్రి జిల్లా సచివాలయం నుంచి ఎంపీడీవోలతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు కార్పొరేషన్ల ద్వారా అందించే రాయితీ రుణాల కోసం అర్హులైన అభ్యర్థుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలన్నారు. 21 మండలాల్లో ముఖాముఖీలు నిర్వహించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 26 నాటికి అన్ని మండలాల్లో ముఖాముఖిలు పూర్తి చేసి అభ్యర్థుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పురపాలక సంఘాల పరిధిలో 28వ తేదీకి ముఖాముఖిలు పూర్తి చేయాలన్నారు. జన్మభూమి కమిటీల ఆధ్వర్యంలోనే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టాలన్నారు. సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కనకనరసారెడ్డి, మైనారిటీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసులు, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ విజయకుమార్, చిత్తూరు నగరపాలక కమిషనర్ బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# సీజన్‌లో వేధించే జలుబు



వర్షాకాలంలో బాగా వేధించే సమస్య జలుబు, దగ్గు. ఏ వయసువారైనా వీటి బారిన పడకతప్పదు. ముఖ్యంగా వీటి కారణంగా పిల్లలు చాలా ఇబ్బంది పడతారు.దాదాపు రెండు వందల వైరస్‌లు కారణం. ఇన్నింటిలో ఏ ఒక్క వైరస్ వల్ల అయినా జలుబు రావచ్చు. అందుకని జలుబుకు సరైన మందు కనిపెట్టలేకపోయారు. విసిగించే జలుబు వల్ల మేలే ఎక్కువ ఉంది. వైరస్ శరీరంలోకి వెళ్లాక మనలోని వ్యాధి నిరోధక శక్తి వల్ల దానితో పోరాడటానికి యాంటీబాడీస్ తయారవుతాయి. ఇవి వ్యాధిని ఎదుర్కోవడానికి కావలసిన శక్తిని ఇస్తాయి. అందుకని జలుబు గురించి దిగులు చెందాల్సిన అవసరం లేదు. సాధారణంగా పుట్టిన నెల రోజుల వయసు నుంచే పిల్లలకు జలుబు రావడం మొదలవుతుంటుంది. మందులు వాడినా వాడకపోయినా ఏడు రోజుల్లో తగ్గిపోయే జలుబుకు ఎన్నో ఇతర కారణాలు ఉన్నాయి... ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి: జలుబు ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. పెద్దవాళ్లకు జలుబు ఉండి, పిల్లలకు దగ్గరగా లేదంటే వారి మీదనే దగ్గడం, తుమ్మడం చేస్తే వెంటనే అది పిల్లలకు వస్తుంది. వైరస్‌తో పాటు శుభ్రత లోపించడం దుమ్ము వల్ల కూడా జలుబు వస్తుంటుంది.


**ముక్కులో, గొంతులో** : ముక్కులో అడినాయిడ్స్, గొంతులో టాన్సిల్స్ ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు పిల్లలకు జలుబు ఎక్కువసార్లు వచ్చే అవకాశం ఉంది. అలాగే వీరిలో జలుబు తగ్గడానికి కూడా ఎక్కువ రోజులు పట్టవచ్చు. పెద్దలు ఎక్కడ పడితే అక్కడ ఉమ్మడం వల్ల, అందులో ఉండే వైరస్ ఎక్కడైనా వ్యాపిస్తుంది. ఇలాంటి చోట ఉండే పిల్లలను జలుబు ఎక్కువగా వేధిస్తుంది. ఉమ్మి ద్వారా టి.బి., స్వైన్‌ఫ్లూ వంటి దీర్ఘకాలిక జబ్బులు వచ్చే ప్రమాదమూ ఉంటుంది. తల్లిపాలు తాగని పిల్లల్లో తరచూ జలుబే కాదు ఏ ఇన్ఫెక్షన్ అయినా ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉంటాయి. **ఎలాంటి నిబంధనలు లేవు** : జలుబుకి ఆహారం విషయంలో ఎలాంటి నిబంధనలు లేవు. అయితే ముక్కులు మూసుకుపోవడం వల్ల పిల్లలు సరిగా తినలేరు. అందుకని తక్కువ తక్కువ ఆహారాన్ని వీలె%నన్ని ఎక్కువసార్లు ఇస్తుండాలి. రెండు - మూడు గంటలకు ఓ సారి పాలిచ్చే తల్లులు పిల్లలకు జలుబు ఉన్నపుడు ఎక్కువ సార్లు ఇస్తుండాలి. పెద్దలు ఎక్కడ పడితే అక్కడ ఉమ్మడం వల్ల, అందులో ఉండే వైరస్ ఎక్కడైనా వ్యాపిస్తుంది. ఇలాంటి చోట ఉండే పిల్లలను జలుబు ఎక్కువగా వేధిస్తుంది. ఉమ్మి ద్వారా టి.బి., స్వైన్‌ఫ్లూ వంటి దీర్ఘకాలిక జబ్బులు వచ్చే ప్రమాదమూ ఉంటుంది. జలుబు తగ్గకపోగా పిల్లలు గాలి తీసుకునేటప్పుడు, వదిలేటప్పుడు పిల్లికూతలుగా వినిపిస్తుంటాయి. ఎన్నో కారణాల వల్ల వచ్చే ఈ సమస్య నియంత్రణకు బ్రాంకోడయలేటర్ మందులు, నెబులైజేషన్లు అవసరం పడతాయి.పిల్లల్లో సాధారణంగా రెండు నెలలకోసారి జలుబు వస్తూనే ఉంటుంది. ఎదుగుదలలో ఎలాంటి సమస్యలు లేనప్పుడు ఎక్కువ సార్లు జలుబు చేసినా భయపడాల్సిన అవసరం లేదు. మందులు అక్కరలేదు: జలుబుకు ప్రత్యేకించి మందులు వాడాల్సి అవసరం లేదు. ముక్కులు మూసుకుపోయినప్పుడు మాత్రం సెలె%న్ డ్రాప్స్, జ్వరంగా ఉంటే పారాసిటమాల్ సిరప్ వైద్యుల సలహా మేరకు వాడాలి. జలుబు ఏడు రోజులకు కూడా తగ్గక ఇంకా కొనసాగుతూ ఉంటే నిర్లక్ష్యం చేయకూడదు. యాంటీబయాటిక్స్ వాడనవసరం లేదు. అయితే డాక్టర్ సలహా మేరకు ఇవ్వాల్సి ఉంటుంది. జలుబుకు ప్రత్యేకించి వ్యాక్సిన్లు ఏమీ లేవు. అయితే పిల్లల్లో వ్యాధినిరోధక శక్తి పెరగడానికి, ఇతర వ్యాధులు రాకుండా ఉండటానికి సమయానుకూలంగా వ్యాక్సిన్లు ఇప్పించడం నిర్లక్ష్యం చేయకూడదు. **వంటింటి చిట్కాలు:** వెల్లుల్లిని బాగా నలగొట్టి గంటకొకసారి బాగా వాసన పీలుస్తూ, అప్పుడప్పుడు కొన్ని వెల్లుల్లి రెబ్బలు నమిలి మింగాలి. ఇలా చేస్తూ ఉంటే కూడా జలుబు తగ్గుతుంది. ఒక టేబుల్ స్పూన్ తేనెలో హాఫ్ టేబుల్ స్పూన్ దాల్చిన చెక్క పొడిని కలిపి పడుకునేటప్పుడు తాగితే జలుబు ,దగ్గు నుంచి కొంతవరకు ఉపశమనం పొందవచ్చు. 2 లేదా 3 తులసి ఆకులను వాటర్ తో కలిపి చిన్న మంటపై కొంత సేపు ఉడక బెట్టి.. నీళ్లు చల్లారాక పుక్కిలిస్తే గొంతు నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు.. తులసి, మిరియాలతో చేసే కషాయం జలుబు సమస్యను అదుపులో ఉంచుతుంది.

జలుబు, ముక్కుదిబ్బడ ఎక్కువగా ఉన్నప్పుడు కొద్దిగా యూకలిప్టస్ ఆయిల్‌ను చేతి రుమాలుపై వేసి వాసన పీలుస్తూ ఉంటే ముక్కుదిబ్బడ తగ్గుతుంది.




# హైబీపీ తగ్గించే కిస్‌మిస్

ఎండుద్రాక్షలో విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. యాంటీయాక్సిడెంట్లు, పీచు వంటివి రక్తహీనతను దరిచేరనివ్వవు. ఎండుద్రాక్షలకు జీర్ణక్రియను మెరుగుపరిచే శక్తి ఉంది. వీటిని క్రమం తప్పకుండా రోజుకు ఆరు లేదా ఐదింటిని తీసుకుంటే.. చిన్న పేగులోని వ్యర్థ పదార్థాలను సులభంగా వెలివేసినవారమవుతాం. ఎండుద్రాక్షల్లోని పీచు కడుపులోని నీటిని పీల్చేస్తుంది. తద్వారా విరేచనాలు వంటి ఉదర సంబంధిత రుగ్మతలను దూరం చేస్తుంది. ఇవి రక్త హీనతకు మంచి మందుగా ఉపయోగపడతాయి. ముఖ్యంగా స్త్రీల కు ఇది ఎంతో ఉపయోగం. వీటిలో ప్రోటీన్లు, విటమిన్లు పుష్కలంగా ఉండటం ద్వారా బక్కపలచగా ఉన్నవారు తీసుకోవచ్చు. తద్వారా బరువు పెరుగుతారని న్యూట్రీషన్లు చెప్తున్నారు. క్రీడాకారులు తన శరీరానికి బలం చేకూర్చుకోవాలంటే.. ఎండుద్రాక్షల్ని తీసుకోవడం మంచిది. ఎండుద్రాక్షల్లోని ధాతువులు, కొలెస్టరాల్, విటమిన్లు, పీచు వంటివి శరీరానికి పోషకాలను అందిస్తాయి. వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయి. వీటిలోని యాంటీయాక్సిడెంట్లు క్యాన్సర్ కణాలను దూరం చేస్తాయి. హైబీపీని నివారిస్తాయి. గుండెను పదిలంగా ఉంచుతాయి. ఎండుద్రాక్షల్లో పొటాషియం రక్తనాళాల్లో ఒత్తిడిని తగ్గించి ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇంకా వీటిలో విటమిన్ బి కాంప్లెక్స్, ఐరన్ ఉండటం ద్వారా రక్తకణాల ఉత్పత్తికి ఎంతగానో ఉపకరిస్తాయి. ద్రాక్ష పండ్లను ఎండబెట్టినప్పుడు, ఎండు ద్రాక్ష తయారవుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తిఅయ్యే ద్రాక్షలో 80 శాతం పంటను వైన్ తయారీలో వాడుతారు. ఏడు శాతాన్ని ఎండు ద్రాక్షగా మలుస్తారు. మిగిలిన, శాతాన్ని మాత్రమే తాజాగా తినడానికి గాని జ్యూస్ తీసి వాడుకోవటానికి గాని వాడుతారు. మంచి పోషకాహార విలువలు కలిగి ఉం టాయి. కొన్ని రకాల వ్యాధులు సోకినప్పుడు ఇవి ఉత్తమ ఆహారంగా ఉపయోగ పడుతాయి



సంతానం లేని స్త్రీలు కిస్‌మిస్ పండ్లు తింటే అండా శయములోని లోపాలు తొలగి సంతానము కలుగుతుంది. మహిళలు ప్రతిరోజూ కిస్‌మిస్ పండ్లు తినుటవలన యూరినల్‌లో ఆమోనియా పెరగకుండా రాళ్ళు చేరకుండా కాపాడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

కిస్‌మిస్ పండ్లను తరుచుగా తినడం వలన శరీరములో పులుపును స్వీకరించే శక్తిగల ఆమ్లాలను సమానం చేసి జ్వరము రానీయకుండా చేస్తుంది. 200 మిల్లిగ్రాముల పాలతో 50 గ్రాముల కిస్‌మిస్ పండ్లు తినడం వలన నరాల నిస్సత్తువ, రక్తపోటు దీర్ఘకాల వ్యాధులు నయమవుతాయి. అలాగే రక్తం శుభ్రపడటానికి నరాలకు బలము చేకూరటానికి పది కిస్‌మిస్ పండ్లను నీళ్ళలోవేసి బాగా వుడకబెట్టి గుజ్జుగా వేసి తాగడం చేయాలని న్యూట్రీషన్లు సూచిస్తున్నారు. పిల్లలు రాత్రపూట పక్క తడుపుతుంటే వారికి వారంపాటు ప్రతిరోజూ రాత్రి రెండు ఎండు ద్రాక్ష పొలుకులను ఇవ్వండి. ఈ వారంలో వారికి చలవచేసే వస్తువులు, పెరుగు, మజ్జిగలాంటి పదార్థాలను ఇవ్వకండి. దీంతో పక్క తడిపే అలవాటునుంచి ఉపశమనం కలుగుతుంది. గొంతు వ్యాధితో బాధపడేవారు ఎండు ద్రాక్షను తీసుకుంటే ఉపశమనం కలుగుతుంది.

ఎందుకంటే ఈ ఎండు ద్రాక్ష శరీరంలోని శ్వాసనాళికలో పేరుకుపోయిన కఫాన్ని తొలగిస్తుంది. దీంతో ఉపశనం కలుగుతుంది మలబద్ధకంతో బాధపడేవారు ప్రతిరోజూ రాత్రపూట పడుకునేముందు ఎండుద్రాక్షతోబాటు సోంపును కలిపి తీసుకుంటే మలబద్ధకంనుంచి ఉపశమనం కలుగుతుంది. ఎండు ద్రాక్షను బాగా వేడి చేసిన నీళ్ళలో నానబెట్టి తర్వాత పిల్లలకు ఇస్తే వారిలో జీర్ణశక్తి బాగా వృద్ధి అవుతుంది. కాకపోతే నానబెట్టే ముందు వీటిని పొడిగా చేయాల్సి ఉంటుంది.

# ఆలూతో పెరిగే అందం

రెండు చెంచాల బంగాళాదుంపరసంలో చెంచా నిమ్మరసం కలిపి కాసేపు ఫ్రిజ్‌లో ఉంచాలి. బయటకు తీశాక దూదితో ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసుకుని, పది నిమిషాలయ్యాక కడిగేసుకోవాలి. ఇలా చేయడం వల్ల మృతకణాలు తొలగిపోయి చర్మం శుభ్రపడుతుంది. ఛాయ మెరుగుపడుతుంది. మొటిమలూ, మచ్చలు ఏర్పడటం వంటి సమస్యలు దూరమవుతాయి.

ముల్తానీ మట్టిలో చెంచా బంగాళాదుంప గుజ్జు, నాలుగు చుక్కల రోజ్‌వాటర్ కలిపి ముఖానికి పూతలా రాసుకోవాలి. పావుగంట య్యాక గోరువెచ్చటి నీళ్లతో శుభ్రపరచుకోవాలి. తరవాత చన్నీళ్లలో తడిపిన వస్త్రంతో ముఖం తుడుచుకోవాలి. మర్నాటికి చర్మం తాజాగా తయారవుతుంది. బంగాళాదుంపను ఉడికించి మెత్తగా చేసుకోవాలి. అందులో కొంచెం పాలపొడి, బాదం నూనె చేర్చి ముఖానికి మర్దన చేసుకోవాలి. తరచూ ఇలా చేయడం వల్ల పొడిబారిన చర్మానికి తేమ అందుతుంది.



కళ్ల కింద నల్లమచ్చలు ఇబ్బంది పెడుతుంటే బంగాళాదుంపను ముక్కల్లా తరిగి కాసేపు ఫ్రిజ్‌లో పెట్టాలి. తరవాత తీసి కళ్ల కింద రుద్దుకోవాలి. కొన్ని నిమిషాల పాటు కళ్ల మీద పెట్టుకోవాలి. ప్రతి రోజూ ఇలా చేస్తుంటే క్రమంగా నల్లమచ్చలు తగ్గుముఖం పడతాయి. నారింజ తొక్కల్ని అయిదు నిమిషాలపాటు ఉడకబెట్టి చల్లార్చాలి. చల్లారిన వాటితో మెడపైన, ముఖం మీద సుతిమెత్తగా రుద్ది అయిదు నిమిషాల తరవాత కడిగేయాలి. ఇలా వారంలో ఒక్కసారయినా చేస్తే చర్మం తాజాగా ఉంటుంది.

టీస్పూన్ తేనెలో కొద్దిగా కుంకుమపువ్వు కలిపి, ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసుకోవాలి. పదిహేను నిమిషాల తర్వాత చల్లని నీటితో శుభ్రపరచుకోవాలి. రోజూ ఇలా చేస్తుంటే నల్ల మచ్చలు తగ్గి, ముఖ కాంతి పెరుగుతుంది. రెండు చెంచాల పాలల్లో, బాదం పొడి, కలబంద గుజ్జు, తేనె కలిపాలి. ఈ మిశ్రమాన్ని ముఖం, మెడ మీద అప్లై చేసి అరగంటయ్యాక కడిగేసుకోవాలి. ఇలా చేస్తే ఈ కాలంలో వచ్చే చర్మ సమస్యలు దూరమవుతాయి. చర్మం పొడిబారకుండా కూడా ఉంటుంది.

# మీనాల్లాంటి 'కన్నుల' సంరక్షణ ఎలా..?

**వం**టగదిలో పనిలో ఉన్నప్పుడో లేదా ఇంటి పనుల్లో నిమగ్నమై ఉన్నప్పుడో కంట్లో నలుసు పడితే.. చేత్తో నలపటంకానీ, రుద్దటంకానీ చేయవద్దు. అలా చేస్తే చేతికి ఉండే మట్టి, ధూళికణాలు, సూక్ష్మక్రిములు కంట్లో చేరి అలెర్జీ, ఇన్‌ఫెక్షన్లను కలిగించే ప్రమాదం ఉంటుంది. కంట్లో నలకపడితే వెంటనే చేతులను శుభ్రం చేసుకుని చేతివేళ్లతో నీటిని కళ్లపై చిలకరించి మెత్తని, శుభ్రమైన గుడ్డతో కళ్లు తుడిస్తే సరిపోతుంది. కళ్లను రోజుకు వీలైనంత వరకు రెండుసార్లుకంటే ఎక్కువ కడుగకూడదు. కంటికి సరిపడా నిద్ర, విశ్రాంతి ఇవ్వడం చాలా అవసరం. కంటి అందాన్ని పెంచేందుకు వాడే వస్తువులు సాధ్యమైనంతవరకు కంపెనీ ఉత్పత్తులనే వాడాలి. కాటుక దిద్దిన కళ్లచూపు చాలా శృంగార భరితంగా ఉంటుంది. అయితే కాటుక పెట్టుకునేటప్పుడు చేతివేళ్లు శుభ్రంగా లేకపోతే క్రిములు కంట్లోకి ప్రవేశించి లోపలి భాగాలు దెబ్బతినే ప్రమాదముంది. అందువల్ల చేతులు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి.

కనురెప్పల వెంట్రులకు నలుపు రంగుతో సింగారిస్తే కళ్లు పెద్దవిగా చాలా అందంగా ఉంటుంది. కళ్లకు మంచి షేప్ రావడంకోసం ఐ లైనర్‌ను వాడతారు.

దీన్ని వాడేటప్పుడు కంట్లో చిన్న చుక్క కూడా పడకుండా ఉండేలా జాగ్రత్తపడాలి. కంటి మేకప్ అవసరం తీరిన తర్వాత తొలగించేటప్పుడు జాగ్రత్తగా ఉండకపోతే కళ్లకు ప్రమాదం జరగవచ్చు. కొంతమంది మేకప్ తొలగించేందుకు దూదిని నీటిలో ముంచి శుభ్రం చేస్తుంటారు. ఇది సరైన పద్ధతికాదు. మేకప్‌ను తొలగించేందుకు తయారైన ప్రత్యేకమైన ఆయిల్‌ను మాత్రమే ఉపయోగించాలి లేదా బేబీ ఆయిల్ వాడాలి.

# కుడుములు తయారు చేయండిలా!



**కావాల్సిన పదార్థాలు:** రవ్వలా కొట్టిన బియ్యపు పిండి - రెండు కప్పులు, శనగపప్పు - అర కప్పు, నెయ్యి - ఒక స్పూన్, ఉప్పు, నీళ్లు - తగినంత.


**తయారుచేయు విధానం:** ముందుగా రాత్రిపూటే బియ్యం నానబెట్టుకొని తెల్లారాక మిక్సీలో రవ్వలా వేసుకోవాలి. అలాగే శెనగలను 15 నిమిషాలపాటు నానబెట్టుకోవాలి. తర్వాత స్టౌ మీద మందపాటి గిన్నె పెట్టి వేడయ్యాక, అందులో స్పూన్ నెయ్యి వేసి శనగపప్పును వేసి కొద్దిగా వేగనివ్వాలి. శనగపప్పు వేగాక వెంటనే నీళ్లు పోసి మరగనివ్వాలి. అందులో తగిన ఉప్పు వేసి, ఆ తర్వాత బియ్యపు పిండిని వేసి ఉండలు లేకుండా కలియబెట్టుకోవాలి. వెంటనే మూతపెట్టి 4-5 నిమిషాలు ఉక్కిరిపట్టాలి. నీరంతా పిండి పీల్చేసుకున్నాక స్టౌ మీద నుంచి దించేసుకోవాలి. ఆ పిండితో నచ్చిన సైజులో ఉండలు చేసుకోవాలి. వీటిని ఇడ్లీ ప్లేట్లలో పెట్టి 25 నిమిషాలు ఆవిరిపై ఉడకనివ్వాలి. అంతే కుడుములు రెడీ.

# స్వీట్ కార్న్ రైస్

మొక్కజొన్న గింజలు ఒక మంచి బలమైన ఆహార పదార్థము. దీని గింజలను పచ్చిగా గాని, కాల్చుకొని లేదా ఉడకబెట్టుకొని తింటారు. మొక్కజొన్న గింజలనుండి పేలాలు 'పాప్ కార్న్', 'కార్న్ ప్లేక్స్' తయారుచేస్తారు. లేత 'బేబీకార్న్' జొన్న కంకులు కూరగా వండుకుంటారు. మొక్కజొన్న పిండితో రొట్టెలు చేసుకుంటారు. కొంచెం వెరైటీగా వెజిటేబుల్స్ చేర్చి పాప్‌కార్న్ రైస్ రుచి చూడండి. పిల్లలకు, పెద్దలకు ఇష్టమైన స్వీట్ కార్న రైస్ టేస్టీ మరియు ఆరోగ్యం కూడా.

**కావలసిన పదార్థాలు:** మొక్కజొన్న గింజలు - 2 కప్పులు, క్యారెట్ - పావు కప్పు (చిన్న ముక్కలుగా కట్‌చేసుకోవాలి), పచ్చిబఠాణి- అర కప్పు, ఉల్లిపాయ- 1 (చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి), అల్లం వెల్లుల్లి పేస్ట్ - 2 టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి - 4-6, నూనె - వేయించడానికి సరిపడా, జీల కర్ర - 1 టేబుల్ స్పూన్, పంచదార - 1 టేబుల్ స్పూన్, ఉప్పు - రుచికి తగినంత, భాస్మతి బియ్యం: 3 కప్పులు (ఉడికించిన అన్నం). జీడిపప్పు- 3 టేబుల్ స్పూన్లు, కిస్‌మిస్ - 2 టేబుల్ స్పూన్లు, కొబ్బరిపాలు - 3 కప్పులు.

**తయారుచేయు విధానం:** - బియ్యం కడిగి కొబ్బరి పాలలో అరగంట నానబెట్టిలి. తర్వాత కొబ్బరి పాలతో సహా బియ్యం వేసి అవసరమనుకుంటే కొద్దిగా నీళ్లు కలిపి మూతపెట్టి పది నిమిషాలు ఉడకనివ్వాలి. ఇప్పుడు



మూతతీసి ఉప్పు వేసి కలిపి, అన్నం ఉడికేంతవరకు ఉంచి స్టౌ కట్టేయాలి.

- తర్వాత పాన్‌లో నూనె వేసి వేడయ్యాక అందులో జీలకర్ర వేసి చిటపటలాడాక, అందులో ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించాలి.

- తర్వాత అందులో పంచదార వేసి కరగనివ్వాలి. తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి రెండు నిమిషాల పాటు తక్కువ మంటలో వేయించుకోవాలి.

- తర్వాత పచ్చిమిర్చి, క్యారెట్, పచ్చిబఠాణీ, స్వీట్ కార్న్ (మొక్కజొన్న గింజలు) ఒక దాని తర్వాత ఒకటి వేసి బాగా వేయించి కొద్దిసేపు మూతపెట్టి, ఆవిరి మీద ఉడికించుకోవాలి.

- తర్వాత మూత తీసి వెజిటేబుల్స్ ఉడికాయో లేదా చూసుకొని తర్వాత ఉడికించిన అన్నం అందులో కలుపుకొని బాగా మిక్స్ చేయాలి.

- చివరగా వేయించుకొన్న జీడిపప్పు, కిస్‌మిస్‌ను గార్నిష్ చేసి వేడివేడిగా సర్వ్ చేయాలి.

# సరి లేరు.. నీకెవ్వరూ.. ఓ ధోనీ..



న్యూఢిల్లీ: జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు, ఓటమి దిశగా వెళ్తున్న సమయంలో తీవ్ర ఒత్తిడిని జయించి తనదైన శైలిలో ప్రశాంతంగా ఆడి జట్టుకు మంచి ముగింపు అందించడం ధోనీకి అలవాటు. అందుకే అభిమానులు అతడని బెస్ట్ ఫినిషర్ అంటారు. అడపాదడపా మ్యాచ్‌ల్లో తప్ప అత్యధిక మ్యాచ్‌లో జట్టుకు మహీ వూహించని విజయాలు అందించాడు కూడా. గురువారం అతడి ఆటతీరే ఇందుకు నిదర్శనం. ప్రస్తుతం బ్యాట్స్‌మన్, కీపర్‌గా రాణిస్తున్న అతడు పలు మైలురాళ్లను అధిగమిస్తూ.. నూతన రికార్డులను తన పేరిట లిఖించుకుంటున్నాడు.

1. వికెట్ల వెనుక అత్యంత అప్రమత్తంగా ఉండే ధోనీ స్టంపుల్లో సరికొత్త రికార్డును అందుకోబోతున్నాడు. గురువారం శ్రీలంకతో జరిగిన వన్డేలో ఆతిథ్య బ్యాట్స్‌మన్ గుణతిలకను స్టంప్ చేయడం ద్వారా లంక మాజీ క్రికెటర్ కుమార సంగక్కర పేరిట ఉన్న (99 స్టంపులు) రికార్డును ధోనీ సమం చేశాడు. మరొక స్టంప్ చేస్తే అత్యధిక స్టంపింగ్ రికార్డు మహీకే దక్కుతుంది.

2. పల్లెకెలె స్టేడియంలో 45 పరుగులతో రాణించి నాటౌట్‌గా నిలిచాడు ధోనీ. దీంతో అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో అత్యధిక సార్లు (120) అజేయుడిగా నిలిచిన తొలి క్రికెటర్‌గా కూడా ఘనత సాధించాడు. అతని కంటే ముందు శ్రీలంక మాజీ క్రికెటర్ మురళీధరన్ (119)ను తాజాగా ధోనీ అధిగమించాడు.

3. ఉత్కంఠభరితంగా సాగిన పోరులో టీమిండియాకు చిరస్మరణీయ విజయాన్ని అందించిన భువనేశ్వర్, ధోనీ జోడీ 8వ వికెట్‌కు అబేధ్య శతక భాగస్వామ్యంతో ఆకట్టుకుంది. వన్డేల్లో శ్రీలంకతో 8వ వికెట్‌కు ఇదే అత్యధిక భాగస్వామ్యం. 2014 నవంబర్‌లో విరాట్ కోహ్లీ, అక్షర్ పటేల్ జోడీ 57 పరుగుల భాగస్వామ్యంతో మెరిసింది.

4. విజయవంతమైన ఛేదనల్లో అజేయంగా నిలిచిన రికార్డు సైతం ధోనీ పేరిటే ఉంది. అతడు 39 ఇన్నింగ్స్‌ల్లో నాటౌట్‌గా నిలిచాడు. అతని తర్వాత జాంటీ రోడ్స్ 33, రికీ పాంటింగ్ 31, అజారుద్దీన్/కలీస్ 30 స్థానాల్లో ఉన్నారు.

# మంత్రి బంధువునంటూ ఉద్యోగాల ఎర

దర్శి: ఇంటి పేరును ఆసరాగా చేసుకుని రాష్ట్ర మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సోదరుడి కుమారుడినంటూ ఒకరు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌నంటూ మరొకరు నమ్మబలికారు. వీరు మరికొంతమందితో కలిసి ఉద్యోగాలిప్పిస్తామంటూ పలువురి నుంచి రూ.26.70 లక్షలు వసూలు చేశారు. డబ్బులు పోయి, ఉద్యోగాలు రాకపోయేసరికి బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రకాశం జిల్లా దర్శి డీఎస్పీ వి.శ్రీరాంబాబు ఆధ్వర్యంలో దొనకొండ పోలీసులు ఈ మోసాన్ని బట్టబయలు చేశారు. డీఎస్పీ తన కార్యాలయంలో ఇన్‌ఛార్జి సీఐ కేవీ.రాఘవేంద్రతో కలిసి ఈ వివరాలు వెల్లడించారు. గుంటూరు జిల్లా భట్టిప్రోలు మండలం తాతవారిపాలెం గ్రామానికి చెందిన యర్రగళ్ల వెంకట సుబ్బారావు అలియాస్ వెంకట సుభాష్, అలియాస్ సీఐ సుభాష్, అదే జిల్లా పొన్నూరు మండలం దొప్పలపూడి గ్రామానికి చెందిన ప్రత్తిపాటి సతీష్, కురిచేడు మండలం కల్లూరుకు చెందిన దామా నారాయణ, మరో ఇద్దరు కలిసి ఒక బృందంగా ఏర్పడ్డారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని గ్రామీణ ప్రాంతాల యువతకు నమ్మబలికారు. దొనకొండ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన తోట వీరాంజనేయులుకు రైల్వేలో టిక్కెట్ కలెక్టర్ ఉద్యోగం ఇప్పిస్తామని రూ.13 లక్షలు వసూలు చేశారు. అదే గ్రామానికి చెందిన కోటయ్యకు తిరుమలలో క్షురకుడి ఉద్యోగం ఇప్పిస్తామని సొమ్ము తీసుకున్నారు. గత ఏడాది కాలంగా తిప్పుతుండడంతో తాను మోసపోయినట్లు గ్రహించి బాధితుడు దొనకొండ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్సై అజయ్‌కుమార్ కేసు నమోదు చేసి విచారించడంతో మరిన్ని అంశాలు వెలుగులోకి వచ్చాయి. గుంటూరు జిల్లా వినుకొండకు చెందిన కోటిరెడ్డి, కురిచేడు మండలం బోధనంపాడుకు చెందిన వెంకటేశ్వర్లు, యర్రగొండ పాలేనికి చెందిన రామచెన్నయ్య, గాజువాకకు చెందిన నారాయణ వద్ద నుంచి రూ.8 లక్షల దాకా వసూలు చేసినట్లు పోలీసులు నిర్ధరించుకున్నారు.

పోలీసులు ఈ ముఠాలోని సి.హెచ్.వెంకట సుబ్బయ్య, పి.కోటేశ్వరరావులను అదుపులోకి తీసుకుని విచారించారు. వారిచ్చిన సమాచారం ఆధారంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా చెప్పుకొంటున్న వెంకట సుబ్బారావు, మంత్రి బంధువునని చెబుతున్న సతీష్, దామా నారాయణలను గురువారం అదుపులోకి తీసుకున్నారు. విచారించగా వీరి ఆగడాలు బయటపడ్డాయి. హైదరాబాద్‌లో ఒక ఆస్తి తగాదాకు సంబంధించి 2009లో బంజారా హిల్స్ పోలీసు స్టేషన్‌లో నమోదైన హత్య కేసులోనూ, 2014లో ఒంగోలులోని తాలూకా పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన ఉప్పలపాటి నారాయణ హత్య కేసులోనూ సుబ్బారావు నిందితుడిగా ఉన్నాడు. 2012లో గుంటూరు జిల్లా కొల్లిపర పోలీసు స్టేషన్ పరిధిలో నలుగురికి గ్రూప్-4 ఉద్యోగాలు ఇప్పిస్తానని రూ.4 లక్షలు వసూలు చేసినట్లు అతడిపై కేసు నమోదైంది. విజయవాడలో కె.నాగలక్ష్మి అనే యువతికి ఉపాధ్యాయ ఉద్యోగం ఇప్పిస్తానని రూ.5.5 లక్షలు, తిరుపతిలో దామోదరనాయుడు అనే వ్యక్తికి కృష్ణపట్నం పోర్టులో ఉద్యోగం ఇప్పిస్తానని రూ.1.40 లక్షలు వసూలు చేసినట్లు సుభాష్‌పై కేసులు నమోదయ్యాయి.

# ప్రత్యామ్నాయ సాగుకు అనువైన తరుణం

## జిల్లా అంతటా ఓ మోస్తరు వర్షం



విజయవాడ: జిలాల్లో విస్తారంగా వర్షం కురిసింది. ఇప్పటికే జిల్లాలో సాగైన పంటలతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగుకు పదునైనా వర్షం కురిసింది. వేసుకున్న పంటలన్నీ కళకళలాడుతున్నాయి. ఈ వర్షాలు ప్రత్యామ్నాయ పంటల సాగుకు ఎంతో అనుకూలమని అటు శాస్త్రవేత్తలు, ఇటు వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికే జిల్లాలో ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ ఉచితంగా కొనసాగుతోంది. అలసంద, ఉలవలు, కొర్రలు, సజ్జలు, పెసలు, తదితర విత్తనాలను పంపిణీ చేస్తున్నారు. తాజాగా వానలు కురవడంతో రైతులు విత్తనాలకు ఎగబడుతున్నారు. భూములను బీళ్లుగా ఎందుకు ఉంచుకోవాలి. ఏదో ఒక పంట వేసుకుంటే గింజలతోపాటు పశువులకు మేత కూడా వస్తోందని భావించిన రైతులు ప్రత్యామ్నాయ విత్తనాలపై ఆసక్తి చూపుతున్నారు. జిల్లాలో కురిసిన వర్షపాతాన్ని పరిశీలిస్తే.. జిల్లాలోని ఆరు మండలాల మినహా... అన్ని మండలాల్లో వర్షం కురిసింది. గత జూన్, జూలై నెలల్లో లోటు వర్షపాతం నమోదైంది. అయితే ఆగస్టులో 65 మి.మీల వర్షం కురువాల్సి ఉండగా ఇప్పటికే 75 మి.మీ అదనంగా వర్షం కురిసింది. 2.5 మి.మీలలోపు 12 మండలాల్లో, 5 మి.మీలలోపు 12 మండలాల్లో, 10 మి.మీలలోపు 15 మండలాల్లో, 10 మి.మీలపైన 18 మండలాల్లో వర్షం కురిసింది.

మండలాల వారీగా పరిశీలిస్తే..

పుట్టపర్తిలో 26.8 మి.మీలు, ఓబుళదేవరచెరువులో 26.4 మి.మీలు, అనంతపురంలో 25 మి.మీలు, అగళిలో 24.0 మి.మీలు, ఉరవకొండలో 21.2 మి.మీలు, బెళుగుప్పలో 19.8 మి.మీలు, నల్లమాడలో 18.5 మి.మీలు, అమడగూరులో 16.0 మి.మీలు, బత్తలపల్లి, రాప్తాడు, కంబదూరు మండలాల్లో 15.2 మి.మీ.చొప్పున, గోరంట్లలో 14.6 మి.మీలు, కూడేరు, కణేకల్లు మండలాల్లో 12.2 మి.మీల చొప్పున, గార్లదిన్నెలో 12.1 మి.మీ, నల్లచెరువులో 12.0 మి.మీలు, బుక్కపట్నం, కొత్తచెరువు మండలాల్లో 11.5 మి.మీలు చొప్పున వర్షపాతం నమోదయిందని ముఖ్య ప్రణాళికాధికారి వాసుదేవరావు తెలియజేశారు.

2,162 క్వింటాళ్లు విత్తనాల పంపిణీ...

జిల్లాలో గత ఐదు రోజులుగా 2,162 క్వింటాళ్లను 11,865 మంది రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలను పంపిణీ చేశామని వ్యవసాయ సంయుక్త సంచాలకులు శ్రీరామ్మూర్తి తెలిపారు. ఇందులో పెసలు 271 క్వింటాళ్లను 2,475 మంది రైతులకు, జొన్నలు 50 క్వింటాళ్లు 466 మంది రైతులకు, ఉలవలు 1,121 క్వింటాళ్లను 4,809 మంది రైతులకు, అలసంద 716 క్వింటాళ్లను 4,076 మంది రైతులకు కంది 2.76 క్వింటాళ్లను 20 మంది రైతులకు పంపిణీ చేశామని జేడీఏ తెలిపారు.

# సెమీస్‌లో సైనా ఓటమి



గ్లాస్గో: ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ సెమీ ఫైనల్స్ వుమెన్స్ సింగిల్స్‌లో భారత షట్లర్ సైనా నెహ్వాల్ నిరాశ పరిచింది. తన ప్రత్యర్థి జపాన్ షట్లర్ నొజోవా ఒకుహర చేతిలో ఓటమి పాలైంది. ఎన్నో ఆశల మధ్య సెమీస్‌లోకి అడుగుపెట్టిన సైనా.. చివరికి కాంస్య పతకంతో సరిపెట్టుకుంది. తొలి గేమ్‌లో దూకుడు ప్రదర్శించి విజయాన్ని సొంతం చేసుకున్న సైనా.. ఆ తర్వాత వరుస గేముల్లో ఓటమి పాలైంది. తొలి గేమ్‌లో 21-12తో విజయం సాధించిన సైనా ఆ తర్వాత 17-21, 10-21తో వరుస గేముల్లో ఓటమి పాలైంది.

తొలుత రెండో గేమ్ ఉత్కంఠగా సాగింది. ఇద్దరి మధ్యా ఒకానొక సమయంలో పాయింట్లు సమానమైనప్పటికీ చివరికి ఒకుహరనే పై చేయిగా నిలిచి 21-17 తేడాతో విజయాన్ని సొంతం చేసుకుంది. ఇక మూడో గేమ్‌లో ఒకుహర మొదటి నుంచీ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. దాంతో సైనా 20-10 పాయింట్ల తేడాతో ప్రత్యర్థి చేతిలో సైనా ఓటమి పాలైంది.

శుక్రవారం జరిగిన క్వార్టర్స్‌లో స్కాట్లాండ్ క్రీడాకారిణి గిల్‌మార్‌పై విజయం సాధించి సెమీస్‌లోకి అడుగుపెట్టిన సైనా.. చివరికి సెమీస్‌లో ఓటమి పాలై కాంస్యంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

# 'చంద్రబాబుకు బుద్ధి చెప్పాలి'

## కాకినాడ ప్రచారంలో ఎమ్మెల్యే రోజా



కాకినాడ: ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలుచేయని చంద్రబాబుకు ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పాలని కాకినాడ ఓటర్లకు వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే ఆర్కే రోజా పిలుపునిచ్చారు. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా 31, 32వ డివిజన్లలో శనివారం ఆమె ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకే ఓటు వేయాలని ప్రజలను కోరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చంద్రబాబు పాలన తీరుపై నిప్పులు చెరిగారు. బుద్ధిలేని కుమారునికి మంత్రి పదవి ఇప్పించుకున్న చంద్రబాబు.. లక్షలాది యువతలో ఏ ఒక్కరికీ ఉద్యోగం కల్పించలేదని విమర్శించారు. తమ ఓటు ద్వారా బాబుకు బుద్ధి చెప్పాలని ఆమె సూచించారు.

# 28న విజయవాడలో ఓబీసీ సదస్సు

అనంతపురం: విజయవాడలో ఈనెల 28న జరగనున్న ఓబీసీ సదస్సును విజయవంతం చేయాలని భాజపా జిల్లా అధ్యక్షుడు అంకాల్‌రెడ్డి కోరారు. అరవిందనగర్‌లోని భాజపా జిల్లా కార్యాలయంలో సదస్సుకు సంబంధించిన గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంకాల్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు సదస్సుకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీనారాయణ, శ్యామసుందర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## కాకినాడ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో పోటీచేస్తున్న

# భాజపా అభ్యర్థుల విజయం ఖాయం

## విశాఖ నగర భాజపా మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రేమకుమారి



కాకినాడ: కాకినాడలో జరగనున్న మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికలలో భాజపా తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపు ఖాయమని విశాఖ నగర భాజపా మహిళా మోర్చా అధ్యక్షురాలు జి. ప్రేమకుమారి స్పష్టం చేసారు. శనివారం కాకినాడలో జరుగుతున్న కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం విశాఖ నగరం నుంచి ప్రచారం నిమిత్తం కాకినాడ మునిసిపల్ వార్డులలో కలియ తిరుగుతూ భాజపా గెలుపునకు కార్యకర్తలందరూ కృషి చేయాలని విస్తృత ప్రచారం చేశారు. భారతదేశ అభివృద్ధికి మోదీ చేస్తున్న కృషి, వారు ప్రవేశపెట్టిన పథకాలు గురించి వివరిస్తూ మోదీ పాలనలో భారత దేశం సాధిస్తున్న అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. నగర భాజపా మహిళా మోర్చా ఆద్వర్యంలో కాకినాడలోని పలువార్డులలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఎన్నికలలో పోటీ చేస్తున్న 9వ వార్డు అభ్యర్థి మాల కొండయ్య గెలుపును కోరుతూ ప్రచారం చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలోని భాజపా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం భాజాపా అభ్యర్థి గెలుపుకు దోహద పడతాయని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోది అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారని అన్నారు. ఇంటింట ప్రచారంలో ఓటర్లు తమ అభ్యర్థికి పెద్ద మెజార్టీ చేకూర్చేందుకు సానుకూలత వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. తప్పక తమ అభ్యర్థులు గెలుపు ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర భాజపా మహిళా మోర్చా ప్రతినిధులు, విశాఖ నగర నాయకులు శివాజీ రాజా బహద్దూర్, కొప్పల బద్రి, మహిళనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు

# సన్న బియ్యం



దుగ్గొండి: మనోవికాస కేంద్రాలు, ఆశ్రమాల్లో ఆశ్రయం పొందుతున్న దివ్యాంగులు, అనాథ పిల్లలతో సహా 50 వేల మందికి సన్న బియ్యం అందేలా కృషి చేస్తానని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. దుగ్గొండిలో సాయి అనురాగ్ రిహాబిటేషన్ సొసైటీ (దివ్యాంగుల మనోవికాస సేవాకేంద్రం)ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సేవాకేంద్రం వ్యవస్థాపక ఛైర్మన్ రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పెద్ది సుదర్శన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులను ప్రేమానురాగాలతో ఆదరించా లన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ పాఠశాలల్లోని 80 లక్షల మంది విద్యార్థులకు సన్న బియ్యం అందజేస్తోందని, దివ్యాంగుల కల సాకారమయ్యేలా సన్న బియ్యం అందజేస్తామన్నారు. దుగ్గొండి దివ్యాంగుల మనోవికాస కేంద్రంలోని పిల్లలంతా దుస్తులు, పుస్తకాలు ఇతర సామగ్రి అందజేస్తామని పెద్ది సుదర్శన్‌రెడ్డి సభలో ప్రకటించారు. కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీవో రవి, తహసీల్దారు సత్యనారాయణరావు, సర్పంచి చందన, ఎంపీటీసీ సభ్యుడు సాయికుమార్, ఎంపీడీవో భాస్కర్, ఈవోపీఆర్డీ ఖాజా మైనుద్దీన్, వ్యవసాయాధికారి దయాకర్, పీహెచ్‌సీ వైద్యాధికారి కొమురయ్య, మండల తెరాస అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.








Editor : Bete Sai Trilok, Printed and Published by Bete Chandra Sekhar on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published from D.No:58-3-15/1A, Atchamma Street, Patamata, Vijayawada-520 010, A.P. and Printed at **VIJAYABHANU PRESS,** D.No.9-3-17, Pithapuram Colony, Visakhapatnam -530 003, RNI No.APTEL/2008/24468, ☆ e-mail: vijayabhanudaily@gmail.com